


# ప్రజావాణిలో దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**కలెక్టర్ ఎం హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 06, జనవరి 2026 16 పేజీలు






# పొగమంచుతో.. పరేషాన్!

2 లో..

## ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు

- ప్రమాదాల నివారణకు నిరంతర పెట్రోలింగ్
- పెరిగిన చలి తీవ్రత
- పడిపోయిన పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు
- చలి మంటలు వేసుకుంటున్న జనం



**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. చలి తీవ్రత పెరిగింది. పిల్లలు పెద్దలు తీవ్రమైన చలికి తట్టుకోలేకపోతున్నారు. చలి మంటలు కాపుకుంటున్నారు. వృద్ధులు చలికి నాన అవస్థలు పడుతున్నారు. గత 20 రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. రోజురోజుకు చలి పెరుగుతుంది తప్ప తగ్గడం లేదు. జనజీవనం ఇబ్బందిగా మారింది. ద్విచక్ర వాహనాలపై ఉదయం, రాత్రి వేళల్లో ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం 6 గంటలు కాగానే ఇళ్లకు చేరుకుంటున్నారు. ఉదయం 10 గంటల వరకు గృహాల్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ తర్వాతే ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు వెళ్లాల్సిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సులు ఇతర వాహనాల కోసం ఎదురుచూస్తుండడంతో సకాలంలో విధులకు హాజరు కాలేకపోతున్నారు. విద్యుత్ వినియోగం పూర్తిగా తగ్గింది. రాత్రి వేళల్లో ఫ్యానులకు విరామం ఇచ్చారు. రెండు మూడు దుప్పట్లు కప్పుకుని పడుకుంటున్నారు. చలి తీవ్రతకు తట్టుకోలేక చలి మంటలు వేసుకుంటున్నారు. ప్రధాన వీధుల్లో ఎక్కడ చూసినా పలువురు చలి మంటల వద్ద దర్శనమిస్తున్నారు. షట్టర్లు, మంకీ క్యాప్ లు ధరించి గృహాలకే పరిమితం అవుతున్నారు. ఇంత చలి తీవ్రతను ఎప్పుడూ చూడలేదు




2 లో..

# స్వర్ణగిరిలో వైభవంగా స్వామివారి తిరువీధి ఉత్సవం

**భువనగిరి రూరల్ జనవరి 5 ప్రభాతవార్త :** భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణ గిరి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో భాగంగా సోమవారం కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో సుప్రభాతసేవతో ఘనంగా ప్రారంభించారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనం. అనంతరం స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమ ళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహిం చారు. లోకకల్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.

విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్స వ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో



2 లో..

# పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులన్నీ వారంలోగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ ప్రభాతవార్త, ప్రతినిధి.జనవరి 5**

ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిష్కరించిన ఫిర్యాదులకు ఆన్లైన్లోనే ఎండార్స్ మెంట్ ఇవ్వాలని ,ఒకవేళ ఏదైనా ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే పరిశీలించి క్షేత్రస్థాయి నుండి రిపోర్టు తెప్పించి వెంటనే పరిష్కరించాలని చెప్పారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజావాణి ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ప్రజావాణిలో ప్రత్యేకించి ఎప్పటికప్పుడే ఫిర్యాదుదారుకు సమాచారం చెప్పేలా డి ఆర్ డి ఓ, గృహ నిర్మాణ శాఖ పీడీలు లాప్టాప్ తో సహా ఒక మనిషిని ప్రజావాణిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి సోమవారం ముఖ్యమైన అంశాలు,

## పొగ మంచుతో పరేషాన్

**(మొదటి పేజీ తరువాయి..)**

అంటున్నారు. ఇది ఇలా ఉండగా చలికి తోడు పొగ మంచు దట్టంగా ఉంటుంది. మంచు దుప్పటి కప్పుకుంటుంది. ఉదయం 10 గంటల వరకు పొగ మంచు కమ్ముకొని ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. దగ్గరికి వచ్చేంతవరకు వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదానికి గురికావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. లైట్లు వేసుకుని వాహనాలను ఉదయం వేళల్లో కూడా నడుపుతున్నారు. మూలతిరుగుళ్ల వద్ద మరింత ఇబ్బందిగా మారింది. ఎదురుగా వచ్చే వాహనము దగ్గరికి వచ్చేంతవరకు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నెమ్మదిగా వాహనాలను నడుపుతున్నారు. దీంతో గమ్యస్థానాలకు చేరాలంటే ఆలస్యం అవుతుంది. గత వారం పది రోజులుగా పొగ మంచు దట్టంగా కమ్ముకోవడంతో ప్రజల కష్టాలు అన్ని ఇన్ని కావు. మరి కొద్ది రోజులు ఇదే పరిస్థితి కొనసాగనుంది. జాతీయ రహదారులపై ప్రమాదాలు చోటు చేసుకోకుండా నిరంతర పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. పోలీస్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు పాటించాల్సిందిగా సూచిస్తున్నారు. వాహనదారులకు పోలీస్ శాఖ అధికారులు పలు సూచనలు చేశారు. వాహనాలకు లైటింగ్ కండిషన్ సరిగా ఉండాలని ఆదేశించారు. నెమ్మదిగా వాహనాలను నడపాలని ఖచ్చితమైన మార్గంలో ఒకే లైన్లో వాహనాలను నడపాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లో బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలన్నారు. ఒక వాహనానికి మరొక వాహనానికి మధ్య దూరం పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. రిఫ్లెక్టివ్ జాకెట్లు స్టిక్కర్లు వినియోగించాలని సూచించారు. అకస్మాత్తుగా బ్రేకులు వేయకుండా స్కిడ్ కాకుండా చూసుకోవాలన్నారు. మూలతిరుగుళ్ల వద్ద వేగాన్ని తగ్గించుకొని జాగ్రత్తగా చూసుకుని వెళ్లాలని పోలీస్ శాఖ అధికారులు సూచించారు. పొగ మంచు తెల్లవారుజామున అధికంగా ఉంటున్నందున ప్రయాణాలు చేయకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. వాహనాలను నడిపేటప్పుడు చేతులకు గ్లౌజులు తప్పనిసరిగా వేసుకోవాలని అన్నారు. పొగ మంచు తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ఓవర్టేక్ చేయకుండా లైన్ మార్కింగ్ ను గమనిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. డి ఫాగర్ ఉపయోగించాలని విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలని పోలీస్ శాఖ అధికారులు పేర్కొన్నారు. వాహనాల లైట్లు బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయా చూసుకోవాలి. మరి కొన్ని సూచనలు చేస్తూ దట్టమైన పొగ మంచు ఉన్న సమయంలో అవసరమైతే ప్రయాణాలు చేయకుండా ఉండాలి. కాగా యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కూలీల కొరత కారణంగా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వ్యవసాయ కూలీలు వెళ్తున్నారు. వాహనాలలో వేకువజామున వెళ్తున్న క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులు సూచించారు. పరిమితికి మించి కూలీలను వాహనాల్లో ఎక్కించుకోవద్దని ఆదేశించారు. పొగ మంచుకు, చలి తీవ్రతకు కొన్నిచోట్ల వ్యవసాయ పనులు నత్తనడకన సాగుతున్నాయి. చలి తీవ్రతతో పొగ మంచు కారణంగా యూరియా నిమిత్తం ఉదయాన్నే ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు రైతులు చేరుకోలేకపోతున్నారు. వానాకాలం సీజన్లో తెల్లవారుజామునే పిఎసిఎస్ ల ముందు బారులు తీరిన రైతులు ప్రస్తుతము చలికి ఉదయాన్నే రాలేకపోతున్నారు. చలి, పొగ మంచు ప్రభావం జన జీవనాన్ని స్తంభింప చేస్తుంది.

## పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులన్నీ వారంలోగా పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నివేదికలు, పథకాల అమలు తదితర అంశాల పై ప్రజావాణి తర్వాత జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో సమీక్షి ంచడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన సమాచారంతో జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకుగాను జిల్లా కేంద్రంలో రెండు వేదికలను గుర్తించడం జరిగిందని, అలాగే వార్డు సభ్యులకు కూడా శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి సంబంధిత మున్సిపల్ మండలాల ప్రత్యేక అధికారులు సమీక్షించి తనకు నివేదిక సమర్పించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి నిర్దేశించిన ప్రొఫార్మలో నివేదిక సమర్పించాలని, విద్యార్థులకు సంబంధించిన సమస్యలన్నీ అడిగి తెలుసుకుని పంపించాలన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలు మెరుగు కావాలని చెప్పారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక పాత్ర పోషించాలని కోరారు. ముఖ్యమైన ప్రభుత్వ పథకాల పై ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని, నెలకు ఒకసారి తహసిల్దార్లు,

ఎంపీడీవోలతో విడివిడిగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారులందరూ ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, చండూరు ఆర్డిఓ శ్రీదేవి, జిల్లా అధికారులు, ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సోమవారం 118 ఫిర్యాదులు స్వీకరించగా ,జిల్లా అధికారులకు 65,రెవిన్యూ అధికారులకు 53 ఫిర్యాదులు వచ్చాయి.

# అర్హులైన ప్రతి గిరిజనుడికి ప్రభుత్వ పథకాలు అందాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం ప్రభాతవార్త**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలోని అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల పట్టాలు ఇప్పించుట కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పంట పొలాలలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల సమస్యలు పరిష్కరించుట కొరకు, వ్యవసాయానికి



సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, మరియు కళ్యాణ లక్ష్మి ్మ, రైతు బంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఏపీఓపవర్ వేణు, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, డి టి ఆర్ ఓ ఎప్ ర్ లక్ష్మీ ్మనారాయణ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, హౌసింగ్ ఏఈ హేమంత్, వివిధ విభాగాలకు చెందిన విజయలక్ష్మి ్మ, భార్గవి, జోగారావు, మోహన్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ గిరిలో వైభవంగా స్వామివారి తిరువీధి ఉత్సవం

**(మొదటి పేజీ తరువాయి..)**

పాల్గొన్న భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఆదిమధ్యాంతరహితుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో జల నారాయణ స్వామి వారికి మంగళ హారతులు సమర్పించారు. నిత్యఅన్నప్రసాద వితరణలో భాగంగా సోమవారం 5 వేల మంది భక్తులు స్వీకరించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## ప్రజావాణిలో దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎం. హనుమంతరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి మొత్తం 36 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా గమనించి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలోరెవిన్యూ శాఖకు 15, జిల్లా పంచాయతీకి 8, గ్రామీణాభివృద్ధి శాఖకు 7, ఇరిగేషన్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, విద్య, ఆర్టీసీ, ఫైర్ శాఖలకు ఒక్కో దరఖాస్తు చొప్పున వచ్చాయని అధికారులు తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..

### ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ గూటికి!

### కేటీఆర్ ఉమ్మడి ఖమ్మం పర్యటనకు ముందే ఝలక్..

### సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

### మున్సిపల్ కార్పొరేషన్‌లో మారుతున్న రాజకీయ సమీకరణలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. సోమవారం సాయంత్రం 7:30 గంటలకు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వీరు అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు ఇప్పటికే సంబంధిత కార్పొరేటర్లు హైదరాబాద్‌కు చేరుకున్నారు. పార్టీ మారుతున్న వారిలో 12వ డివిజన్‌కు చెందిన చిరుమామిళ్ల లక్ష్మి ్మ, 17వ డివిజన్ దోర్నల రాధ, 25వ డివిజన్ గోళ్ళ చంద్రకళ, 40వ డివిజన్ దాడి అమృత, 55వ డివిజన్ మోతారపు శ్రావణి ఉన్నారు. కేటీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు ముందే ఈ పరిణామం చోటుచేసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఖమ్మం నగర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుండగా, బీఆర్ఎస్‌లో అసంతృప్తి పెరుగుతోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# తీవ్రమైన మానసిక ఆందోళనలతో రైతు గుండెపోటుతో మృతి

**తుంగతుర్తి . జనవరి 5. ప్రభాతవార్త**



తీవ్రమైన మానసిక ఆందోళనతో రైతు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన రావులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. తుంగతుర్తి సీఐ నరసింహారావు తెలిపిన వివరా ల ప్రకారం గ్రామంలో గత కొంత కాలంగా కేతిరెడ్డి సౌజన్య దేవి మరికొందరి రైతుల మధ్య భూమి పంచాయతీ నడుస్తుందని తెలిపారు. కొంతమంది రైతులు ఆదివారం సృజనా రెడ్డి భూమినీ ఆక్రమించుకున్నారు ఈ విషయమై కేసు విచారణ కొరకు సోమవారం గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి విచారణ చేస్తుండగా జోగునూరి లాజరస్ తీవ్రమైన మనోవేదనతో గుండెపోటుతో అడ్డంపడ్డాడు. వెంటనే అక్కడ ఉన్న గ్రామస్తులు సిపిఆర్ పద్ధతి ద్వారా చికిత్స చేసే ప్రయత్నం చేశారు అయినా ఫలితం దక్కలేదు ప్రాణాలు పోయాయి అని తెలిపారు ఇప్పటికైనా గ్రామంలో భూమి పంచాయతీలు లేకుండా పరిష్కారం చేయాలని రైతులు కోరారు. మృతదేహంతో ధర్నా మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో భూ పంచాయతీ విచారణ చేస్తుండగా జోగునూరి లాజరస్ గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కేతిరెడ్డి సౌజన్య దేవి యే కారణమని ఆరోపిస్తూ సౌజన్య దేవి ఇంటిముందు లాజరస్ మృతదేహాన్ని పెట్టి ధర్నా నిర్వహించారు. మాకు తగు న్యాయం చేయాలని అక్రమంగా తమ భూమిని పట్టా చేసుకున్నా భూమినీ తిరిగి మాకు పట్టా చేయాలని మృతికి కారణమైన వారిపై తగు చర్యలు తీసుకోవాలనికుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే జైలు శిక్ష తప్పదు

### డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష

### ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య



**నల్గొండ టౌన్ జనవరి 05, ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుపడితే జరిమానా తో పాటు జైలు శిక్ష తప్పదని నల్గొండ ట్రాఫిక్ సీఐ అన్నారు. నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ శరచ్చంద్ర పవార్ ఆదేశాల మేరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 30 మంది వాహనదారులు పట్టుబడ్డారని ట్రాఫిక్ సీఐ తెలిపారు. ఈ సందర్భంగా పట్టుబడిన వారిని ఈరోజు కోర్టులో హాజరుపరచగా, కేసులను విచారించిన నల్గొండ ప్రత్యేక ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ, వారిలో ఇద్దరికి (2) రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1,000/ జరిమానా, మిగిలిన 28 మందికి కలిపి మొత్తం రూ.25, 000/ జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కేవలం తాము మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.పోలీసులు నిర్వహిస్తున్న వాహన తనిఖీలు ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదని, ప్రజల ప్రాణాలు కాపాడడానికే అని స్పష్టం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఇలాంటి తనిఖీలు నిరంతరం కఠినంగా కొనసాగుతాయని ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య తెలిపారు.

# ఆత్మీయ సన్మాన ఘనంగా నిర్వహించిన చందంపేట ఎంపీడీవో లక్ష్మీ

**చందంపేట ప్రభాత వార్త జనవరి 5**



మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్లను చందంపేట ఎంపీడీవో లక్ష్మి సోమవారం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో చందంపేట అన్ని గ్రామాలకు సంబంధించిన సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచ్లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో చందంపేట ఎంపీడీవో లక్ష్మి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే గ్రామ పంచాయతీ ఉత్తమ అవార్డుగా మీరందరూ అభివృద్ధి పథంలో తీసుకెళ్లి అవార్డులు తీసుకోవాలని ఆమె తెలిపారు గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు అభివృద్ధి పదంలో గ్రామాన్ని పనిచేయాలని ఆమె తెలిపారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తే రాబోయే రోజుల్లో మళ్లీ మళ్లీ సర్పంచి కాకుండా పై స్థాయికి మీరందరూ ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుతూ ప్రతి ఒక్కరికి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బద్యా నాయక్ చందంపేట ఎండి సాదిక్. విజయ రాము నాయక్. దేవి గోవింద యాదవ్ .జహిందర్ .సబితా సుక్యనాయక్. మకట్లాల్. భరత్ కుమార్. రమేష్ నాయక్. మన్మధ రెడ్డి. చిట్టి. శివ. శ్రీను. శంకర్రావు. చంద్రు. సత్యనారి. రవి నాయక్. హనుమా నాయక్. వెంకట్ రామ్ వివిధ ఏకగ్రీవంగా పోలగోని సత్యనారాయణ గౌడ్ రేకుల గడ్డ ఎలుక జలంధర్ గౌడ్ ఎన్నికైన గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# తురక కాశ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన నేతకు ఘనంగా పాలాభిషేకం

**డిసెంబర్ 5 ప్రభాతవార్త తిప్పర్తి**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తురక కాశ కార్మికుల సమస్యలు, వారి దయనీయ స్థితిగతులపై ప్రస్తావించి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారికి మరియు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ గార్లకు కృతజ్ఞతగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం గారి ఆధ్వర్యంలో తిప్పర్తి మండలం కాశి వారి గూడెం గ్రామంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూతురక కాశ కార్మికుల జీవన భద్రత, ప్రమాద బీమా, ఆసరా పెన్షన్, ప్రభుత్వ భూములపై హక్కులు వంటి కీలక సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం చారిత్రాత్మకమని కొనియాడారు. కార్మికుల న్యాయమైన హక్కులు సాధించే వరకు సంఘం పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, షేక్ లతీఫ్ పాష. షేక్ అలీ గ్రామ సర్పంచ్ షేక్ కమల్ ఉప సర్పంచ్ షేక్ అలీ. వార్డు సభ్యులు షేక్ అల్లావలి.షేక్ నూర్ మొహమ్మద్ షేక్ కలీం.గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ మోలానా గౌరవ అధ్యక్షులు షేక్ సయ్యద్ మండల అధ్యక్షులు షేక్ మహిముద్ మరియు గ్రామ పెద్దలు షేక్ చాంద్ పాషా. షేక్ సుభాని షేక్ అజిత్ షేక్ ఖాసీం షేక్ అబ్దుల్ షేక్ షబ్బీర్ .షేక్ కమల్ కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మెట్టుకో కొబ్బరికాయ.... రామలింగేశ్వరుని సన్నిధిలో మొక్కులు

### తీర్చుకున్న సర్పంచ్ దంపతులు...



**కట్టంగూర్, జనవరి 5, ప్రభాతవార్త,** మండలంలోని పామనగుండ్ల గ్రామానికి చెందిన తండు శంకర్ గౌడ్ వసుమతి దంపతులు, కనుకుల సంతోష్ మాధవిరెడ్డి దంపతులు, దొంతం శశికుమార్ రెడ్డి, సాయికుమార్ రెడ్డి,వడ్డే మాధవి సైదిరెడ్డి దంపతులు పామనగుండ్ల సర్పంచ్ గా గెలు పొందితే మెట్టుకు ఒక్క కొబ్బరికాయ కొడతా అనే మొక్కు మేరకు సోమవారం చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి సన్నిధిలో మొక్కు సమర్పించు కున్నారు. ఈకార్యక్రమంలో పామన్ గుండ్ల గ్రామపంచాయతీ పాలకవర్గం, టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తిరుమలగిరి జనవరి 5 ప్రభాతవార్త**



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలోని ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది వివరాలకెళితే తిరుమలగిరి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న సతీష్ (45) అనే వ్యక్తి తన స్వగ్రామం ఐనోవోలు నుండి వస్తుండగా మార్గమధ్యన తొండ గ్రామం సమీపాన రాగానే హెచ్ పి పెట్రోల్ ట్యాంకర్ లారీ గిబి 03 గి 3348 తిరుమలగిరి నుండి తొర్రూరు వెళుతుండగా ఎదురుగా ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పూర్తి విచారణ చేసి మృతుని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఆసుపత్రికి తరలించారు మృతునికి భార్య మరియు కుమారుడు కుమార్తె వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# స్థానిక లారీలకే లోడింగ్ కేటాయించి.. జీవనోపాధి కాపాడాలి

### ఎంపీఎల్ లాజిస్టిక్స్ ఎదుట లారీ యాజమానుల ఆందోళన

**చిట్యాల రూరల్, జనవరి 05, ప్రభాతవార్త :** స్థానిక లారీ యజమానులు, డ్రైవర్ల జీవనోపాధిని కాపాడాలని డిమాండ్ చేస్తూ చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ పరిధిలోని ఎంపీఎల్ లాజిస్టిక్స్ ఎదుట లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. స్థానిక లారీలను పక్కన పెట్టి పరిశ్రమకు చెందిన వాహనాల ద్వారానే లోడింగ్ జరుపుతుండటం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీఎల్ పరిశ్రమ తమ పరిధిలోనే రైల్వే గూడ్స్ లాజిస్టిక్స్ సదుపాయం ఏర్పాటు చేసుకుని, ఇతర ప్రైవేటు వ్యాపార సంస్థలకు చెందిన ఆహార ధాన్యాలు, నిత్యావసర సరుకులను గూడ్స్ రైలు వ్యాగన్ల ద్వారా తీసుకువచ్చి, వాటిని పరిశ్రమకు చెందిన టిప్పర్ల ద్వారానే తరలిస్తోందని లారీ యజమానులు ఆరోపించారు. దీంతో స్థానికంగా లారీ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. సోమవారం రాజస్థాన్ రాష్ట్రం నుంచి గోధుమల లోడుతో గూడ్స్ రైలు వ్యాగన్ రాగా, ఆ లోడును స్థానిక లారీలకు అప్పగించకుండా పరిశ్రమ వాహనాల ద్వారానే తరలించడంతో తమకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని లారీ యజమానులు పేర్కొన్నారు. చిట్యాల లారీ యజమానుల సంఘ పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 300 కుటుంబాలు లారీ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని, లోడింగ్ అవకాశాలు లేకపోతే కుటుంబాలను పోషించడం కష్టసాధ్యమవుతుందని వాపోయారు. నెలవారీ వాహన రుణాలు, బీమా, నిర్వహణ ఖర్చులు భరించలేని పరిస్థితి నెలకొందన్నారు. పరిశ్రమలు స్థానికులకు ఉపాధి కల్పించాల్సిన సామాజిక బాధ్యతను విస్మరించకూడదని, వెంటనే స్థానిక లారీలకే లోడింగ్ కేటాయించాలని లారీ యజమానుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. తమ సమస్యకు పరిష్కారం లభించే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు ఎంపీఎల్ లాజిస్టిక్స్ డైరెక్టర్ వినోద్ కుమార్ స్పందిస్తూ, తమ సంస్థకు వస్తువుల రవాణాకు అవసరమైన అన్ని ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని, నిబంధనల ప్రకారమే గోధుమల లోడును పరిశ్రమకు చెందిన టిప్పర్ల ద్వారానే తరలిస్తున్నామని తెలిపారు. సమాచారం అందుకున్న చిట్యాల ఎస్ఐ రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. ధర్నా శాంతియుతంగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటూ, అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో లారీ యజమానుల సంఘ గౌరవాధ్యక్షుడు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడు పాటి దివాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి గణేష్, కోశాధికారి గురిజ జంగయ్య, కంచర్ల యాదయ్య, పోలగోని వెంకన్న, బొడ్డు యాదయ్య, గడ్డం సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం

**మండలంలో బీఆర్ఎస్ సత్తా చాటింది, కాంగ్రెస్ అధికార దుర్వినియోగం చేసింది..**
**జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం**
**పార్టీ శ్రేణులు అధైర్యపడవద్దు , మీవెంట నేనున్నా గెలిచిన సర్పంచ్‌లపై బాధ్యత ఉంది**
**ఓడిన అభ్యర్థులకు మంచి భవిష్యత్ ఉంటుంది , సర్పంచ్‌ల సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్**

**అనంతగిరి జనవరి 05 ప్రభాత వార్త :**

వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కారు జోరుతో కాంగ్రెస్ పార్టీ బేజార్ అయ్యిందని మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అధ్యక్షతన మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుమెంబర్ల సన్మాన సభ జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై బీఆర్ఎస్ మద్దతుతో విజయం సాధించిన సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులను,ఓడిపోయిన అభ్యర్థులను సన్మానించారు.బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన జీపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటి చెప్పిందని చెప్పారు.పార్టీ విజయం కోసం కృషి చేసిన నాయకులు,కార్యకర్తలను అభినందించారు.కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడినా,మద్యం ఏరులై



పారించినా బీఆర్ఎస్ మద్దతు సర్పంచ్‌లు,వార్డు మెంబర్లు కాంగ్రెస్ ఎదురొడ్డి ప్రజల మద్దతుతో ఎన్నికల్లో విజయం సాధించారని కొనియాడారు.మండలంలో కాంగ్రెస్‌ను ఢీకొట్టి బీఆర్ఎస్ మద్దతుదారులు సర్పంచ్‌లుగా గెలుపొందటం అభినందనీయమన్నారు.ప్రజలు బీఆర్ఎస్ వెన్నంటి నిలిచి 40 శాతం సర్పంచ్ స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులను సర్పంచ్‌లుగా గెలిపించినట్లు చెప్పారు.పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జోరుకు భయపడి సీఎం రేవంత్ పార్టీ గుర్తులపై జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శించారు.ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ క్యాడర్ సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.నూతన సర్పంచ్‌లు అధైర్యపడవద్దని, ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ అవుతాయని,ఆ నిధులను ఖర్చుచేసే అధికారం కేవలం సర్పంచ్‌కు మాత్రమే ఉంటుందన్నారు.దేశంలో రాష్ట్రపతి తర్వాత సర్పంచ్‌లకు మాత్రమే చెక్‌పవర్ ఉందన్నారు.సర్పంచ్‌లు తమ గ్రామాల్లో అభివృద్ధి,ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.రెండేండ్ల తర్వాత కేసీఆర్ సర్కార్ రావడం ఖాయమని,అప్పుడు బీఆర్ఎస్ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని మల్లయ్య యాదవ్ భరోసా ఇచ్చారు.గెలిచిన సర్పంచ్‌లకు బాధ్యత ఉంటుందని,ఓడిపోయిన సర్పంచ్‌లకు భవిష్యత్తు ఉంటుందన్నారు.ఓటమి పాలైన సర్పంచ్‌లు నిరాశకు గురికావద్దని ప్రజల సేవలు ఉంటే వచ్చే ఎన్నికల్లో విజయం సాధించటం ఖాయమని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, నాయకులు నెలకుర్తి హనుమంతరావు,జిల్లా మాజీ సింగిల్ విండో చైర్ పర్సన్ నెలకూర్తి ఉషారాణి, మాజీ ఎంపీటీసీ కృష్ణవేణి హరీష్ రావు,మండల యూత్ అధ్యక్షుడు సంతోష్,వివిధ గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వెంకటరెడ్డి

**నడిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త:**



సర్పంచుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన భూత్కూరి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయం లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులతో నిర్వహించిన సమావేశంలో రామాపురం సర్పంచ్ భూత్కూరి వెంకటరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ లకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు సర్పంచ్ అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వెంకటరెడ్డిని సర్పంచ్ లు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు దున్నా శ్రీనివాస్, గోసుల రాజేష్,దాట్ల నాగేశ్వరరావు,వేల్పుల సోమయ్య,కంభంపాటి సరిత,అట్టూరి పుష్పావతి,చిర్రా రమ్య,దొడ్డి నరసింహారావు, విమలపంగు సరోజిని, ధారావత్ వరలక్ష్మి,కేశగాని సరిత. లు పాల్గొన్నారు.

## గుడి బడి ఎదురుగా బెల్ట్ షాపులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు

**అనంతగిరి జనవరి 05 ప్రభాత వార్త:**

జనావాసాల మధ్య విచ్చల విడిగా బెల్టు షాపులు వెలిశాయి.మద్యం సేవించిన మద్యం ప్రియులు గొడవలకు పాల్పడడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో గుడి,బడి అనే తేడా లేకుండా జనావాసాల మధ్య పుట్ట గొడుగుల్లా బెల్టు షాపులు వెలిశాయి.జనావాసాల మధ్యనే బెల్టు షాపు దందాకు ఆజ్యం పోస్తూ మద్యం అక్రమ విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు.మద్యం షాపులు సిండికేట్ గా ఏర్పడి వ్యాపారుల లాభాల కోసం వేట మొదలెట్టి బెల్ట్ దందాను ప్రోత్సహించి,ప్రజల కష్టాన్ని సొమ్ము చేసుకుంటూ మద్యం కోట్లు గడిస్తున్నారు.ఆబ్కారీ శాఖ లిక్కర్ వ్యాపారులకు కొమ్ము కాస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తు మామూళ్ళ మత్తులో మునిగి తేలుతున్నారనే ఆరోపణలు గ్రామంలో వెలువెత్తుతున్నాయి.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల,గుడి ఎదురుగా ఇండ్లల్లో జనావాసాల మధ్య బెల్టు షాపు దాందాను జోరుగా కొనసాగిస్తున్నారు.ఇక్కడి నుండి బెల్టు షాపులను తీసివేయాలని స్థానికులు పలుమార్లు విన్నవించిన అవేమీ పట్టనట్లుగా యదేచ్చగా బెల్టు షాపును కొనసాగిస్తున్నారు.ఈ బెల్టు షాపుల వలన ప్రతి రోజు మద్యం ప్రియులు మద్యం సేవించి గొడవలకు దారితీ స్తున్నారని,దింతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి జనావాసాల మధ్య బెల్టు షాపులను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**కోదాడ టౌన్ జనవరి 5 ప్రభాతవార్త**



ఎల్ ఐ సి ఏజెంట్ల ఆధ్వర్యంలో 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించారు స్థానిక లియాఫీ భవనం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రాంచ్ మేనేజర్ ఎం రమేష్ మాట్లాడుతూ భారత జాతీయ బీమా సంస్థకు ఏజెంట్లు అత్యంత కీలకమన్నారు.ప్రతి ఎల్ఐసి ఏజెంట్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ ప్రతిభను మరింతగా పెంచాలని కోరారు.

## రైతులకు యూరియా పంపిణీ

**నడిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త :**



మండలంలోని కాగిత రామచంద్రపురం, తెల్లబెల్లి, నడిగూడెం, వల్లాపురం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలలో సోమవారము రైతులకు యూరియా పంపిణీ చేశారు. మండలానికి 120 మెట్రిక్ క్ టన్నులు మంజూరు కాగా ఇప్పటివరకు 40 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేశారు. సరిపడ యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్ అన్నారు. ఎకరానికి మూడు బస్తాలు యూరియా అందజేస్తున్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియాను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. యాసంగి వ్యవసాయ పనులు వేగవంతం కావడంతో యూరియా కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు వచ్చి తీసుకెళ్తున్నారు. కార్యక్రమంలో సీఈవో కిరణ్ కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలపై అభ్యంతరాలు స్వీకరణ

**కోదాడ టౌన్ జనవరి 5 ప్రభాతవార్త .**



కోదాడ మున్సిపాలిటీ రెండవ పాలకమండలి ఎన్నికల కొరకు ఓటర్ జాబితాను పరిశీలించి తమ అభ్యంతరాలను దరఖాస్తు చేయాలని మున్సిపల్ కమిషనర్ రామాదేవి కోదారు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పక్షాల ప్రతి ని ధులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండవ సాధారణ ఎన్నికలు గాను అక్టోబర్ 1 2025న ఉన్నటువంటి ఓటర్ జాబితాను ఈ నెల 1న ప్రకటించినట్లు తెలిపారు. జాబితాలో అభ్యంతరాలు ఉన్నట్లయితే దరఖాస్తు చేసినట్లయితే పరిశీలించి తుది జాబితాలను ఈనెల 10న ప్రకటించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ ఖాతాను, నో డ్యూ సర్టిఫికెట్ను, రిజర్వ్ కేటగిరి చెందిన వారు కుల ధ్రువీకరణ పత్రాలను సిద్ధం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ రాజకీయ పక్ష నాయకులు వంగవీటి రామారావు, పాలూరు సత్యనారాయణ, షేక్ నయం, కర్ల సుందర్ బాబు,పరశురాం, ఒరుగంటి ప్రభాకర్,లతీఫ్,పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగి మృతికి సంతాపం

**నడిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త :**



ఎన్ ఎస్ పి డిపార్ట్ మెంట్ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగి నడిగూడెం గ్రామానికి చెందిన కోరట్ల తిరుపయ్య ఆదివారం తెల్లవారు జామున అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మృతుడి నివాసం వద్ద అయన పార్తివదేహం పై పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజ్,వార్డు సభ్యులు నాగవరపు సరస్వతి రాము, మహీంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు,కత్తి విజయ్, దున్న రాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పలువురు విశ్రాంత ఉద్యోగులు కూడా సంతాపం తెలిపారు.

## సామర్థ్యాల పరిశీలన

**నడిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త**



మండలంలోని వేణుగోపాలపురం, చెన్నకేశవపురం గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సోమవా రము మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పలువురు విద్యార్థులతో పాఠాలను చదివించి వారి సామర్థ్యాలను అంచనా వేశారు. రాయడము, చదవడంలో సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, రికార్డులను పరిశీలించారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ లో నిడమనూరుకు చెందిన ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభా

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి5**

జిల్లాలోని జనవరి 2, 3వ తేదీలలో నల్లగొండలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో నిడమనూరు ఆదర్శ పాఠశాలకు చెందిన కె.వెంకట్ పదవ తరగతి సీనియర్ విభాగంలోఈ. పవన్ కుమార్ ఎనిమిదవ తరగతి జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి డి ఈ ఓబిక్షపతి చేతుల మీదుగా షీల్డ్ తీసుకున్నారు. వీరు ఈ నెల 7,8,9తేది ల లో కామారెడ్డి లో జరిగే రాష్ట్ర స్థాయి కి ఏంపిక కావడం జరిగింది. అదే విదంగా పాఠశాల కు చెందిన డి. పృధ్వి తేజ 9వ తరగతి సీనియర్ విభాగంలో మూడో బహుమతి, జూనియర్ విభాగంలో టీ. లక్షీ ్మ తేజ ఎనిమిదవ తరగతి రెండో బహుమతి గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా నిడమనూరు



పాఠశాల ప్రిన్సిపల్ బూరుగు నిర్మల సంతోషం వ్యక్తం చేశారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు శ్రీనివాస్ రెడ్డి, నరేష్ కుమార్, వెంకటేశ్వర్లు, సంధ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపాలిటీలో పొలిటికల్ పార్టీలతో భేటీ

**. హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవా**

జనవరి 5 నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పొలిటికల్ పార్టీ నాయకులతో రాబోయే నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల గురించి మున్సిపల్ కమిషనర్ చింత వేణు ఆధ్వర్యంలో భేటీ ఏర్పాటు చేయడం జరిగినది. పొలిటికల్ పార్టీ నాయకులతో చర్చించిన పిదప వారు తెలిపిన సమాచారం ప్రకారం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం ఓటర్ల లిస్టు తయారు చేయడం



జరుగుతుందని తదుపరి చర్య నిమిత్తము ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియపరచడం జరుగుతుందని తెలిపారు

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**పెద్దవూర, జనవరి 5 ప్రభాతవార్త**



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పెద్దవూర ఎస్సై వై ప్రసాద్ అన్నారు. మండలంలోని బట్టుగూడం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా బట్టు గూడెం యూత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎస్సై వైప్రసాద్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వై సంధ్య మురళి, వార్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి శంకర్, విష్ణు, నాయకులు నక్కల నాగిరెడ్డి, కాంతయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్, నిర్వాహకులు అంజి,రవి, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ భైరం లక్ష్మి కృష్ణ ను ఆదర్శంగా తీసుకోవాలి

**త్రిపురారం,జనవరి 5. ప్రభాతవార్త:.**

బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలు అందిస్తూ సామాజిక సేవా దృక్పథంతో గ్రామంలో వయోజనులైన ప్రతి ఒక్కరికి తమ సొంత నిధులతో ఎస్ బి ఐ బీమా సౌకర్యం కల్పించడం అభినందనీయమని ఆమె స్ఫూర్తి పలువురికి ఆదర్శనీయం కావాలని స్థానిక ఎస్ బి ఐ మేనేజర్ తులసి శర్మ అన్నారు. సోమవారం సి ఎఫ్ ఐ మిర్యాలగూడ వారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత,పలు బీమా పథకాలు, సైబర్ నేరాలు, కేవైసీ, పలు రకాల రుణాలు బ్యాంకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రమాద బీమా తదితర బీమా పథకాలతో పాటు బ్యాంకు ఖాతాలకు కేవైసీ చేయించుకోవడం, రుణాల సక్రమ వినియోగం చెల్లింపులపై కళాకారులు పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామీణ బ్యాంక్ మేనేజర్ స్వామి నాయక్, ఏపిఎం కానూరి నాగేందర్, ఫీల్డ్ ఆఫీసర్ వంశీ, శ్యామ్, ఉప సర్పంచ్ అనుముల నాగమణి, పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్, సీసీ బాలునాయక్, వివో ఏలు సి ఎఫ్ ఐ లు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్రా భివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయండి.

**త్రిపురారం, జనవరి 5. ప్రభాతవార్త:.**

దేశ ఆర్థిక అభివృద్ధిలో పట్టుకొమ్మలైన గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు చిత్తశుద్ధితో కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల పరిచయ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రథమ పౌరుడిగా గుర్తింపు ఉన్న సర్పంచ్ పదవిని అధికార హోదాగా కాకుండా బాధ్యతాయుతమైన ప్రజాసేవగా భావించి తమను ప్రత్యక్షంగా ఎన్నుకున్న ప్రజల ఆకాంక్షల మేరకు సామాజిక సేవా దృక్పథంతో ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించి గ్రామాల మౌలిక వసతుల కల్పనతో పాటు శాశ్వత ప్రాతిపదికమైన అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ యాక్ట్ 2018 అనుసరించి ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామపంచాయతీ, గ్రామసభ తీర్మానాలను ప్రజా భాగస్వామ్యంతో పంచాయతీ కార్యదర్శి పాలకమండలిని సమన్వయం చేసుకుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. గ్రామపంచాయతీలో ప్రాధామ్యాంశ లైన పారిశుద్ధం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ సమర్థవంతంగా చేపడుతూ ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి, రాజకీయ కక్షసాదిం పు, రాగద్వేషాలకు చావు లేకుండా లేకుండా రాజకీయాలకతీతంగా గ్రామాలలో ప్రశాంతమైన ప్రజా జీవనానికి దోహదపడే విధంగా నిధుల లభ్యతను బట్టి గ్రామపంచాయతీలో ప్రాధాన్యాలను గుర్తించి పనులు చేపట్టాలన్నారు. వివిధ పద్దుల కింద ప్రభుత్వం అందజేసే నిధులను పారదర్శకంగా వినియోగించడంతోపాటు నిధుల సమీకరణలో స్థానిక వనరులను వినియోగించుకోవాలన్నారు. ప్రతి నెల లోపు గ్రామపంచాయతీ సమావేశాలు, ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్వహించుకొని ప్రజలకు జవాబుదారీతనంతో పని చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రామ సమస్యలను పరిష్కరించుకునేలా కృషి చేయాలన్నారు. నిస్వార్థ ప్రజా సేవతో గ్రామాలను అభివృద్ధి చేసుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం ఎంఈఓ రామావత్ రవి నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల పటిష్టతతో పాటు గ్రామపంచాయతీ అభివృద్ధిలో వివిధ శాఖల పాత్ర పై వివరించారు. అన్ని శాఖల అధికారులు ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి దోహదపడాలన్నారు. అనంతరం నూతన సర్పంచులను మండల పరిషత్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిళ, ఇంచార్జ ఎంపీవో షేక్ జాఫర్, ఏఈలు గోగుల సైదులు, బోడ మోహన్ గాంధీ, విశాల్, సంపత్, ఏపిఎం కానూరి నాగేందర్, ఏపీవో ఎన్. శ్యామల, ఐసిడిఎస్ సూపర్వైజర్లు గోపిశెట్టి మల్లేశ్వరి, వెంకటమ్మ, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శులు కోడి రెక్క రాజేందర్, అజ్మత్, గజ్జె ల అనిత, నాగరాజు, నవీన్, జల్లా ఉపేందర్ తదితరులున్నారు. అదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక ఆధ్వర్యంలో నూతన సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి,






## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి వి బి ఎన్ ఫౌండేషన్ సంస్థ ఆర్థిక సహాయం

**హాలియా (నాగార్జునసాగర్ ) ప్రభాతవార్త**



జనవరి 5ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించడంలో తాము ముందుంటామని మరోసారి చాటి చెప్పిన విబిఎన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ.నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ వాస్తవ్యులైన మూలింటి రామాంజ నేయులు (సాకలి అప్ప) ఇటీవల కాలంలో అనారోగ్యం పాలయ్యారని వి బి ఎన్ ఫౌండేషన్ ఫౌండర్ అయిన దాసరి నినన్ ద్వారా తెలుసుకొని విబిఎన్ ఫౌండేషన్ డైరెక్టర్ నూకల చెన్నారెడ్డి తమ సంస్థ తరఫున కొంత మొత్తాన్ని ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విబిఎన్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు సైదేందర్ (చిట్టి), వల్లెపు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## గుంటుపల్లి సర్పంచ్ ను సన్మానించిన చిన్ననాటి మిత్రులు.

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి5**



మండలంలోని గుంటుపల్లి సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన రూపని పుష్పలత కృష్ణయ్యను పదవ తరగతి చదువుకున్న మిత్రులు 199192 బ్యాచ్ సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు రాజన్న గూడెం మాజీ సర్పంచ్ ముంగి శివమారయ్య మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బ వీరారెడ్డి, గోపాల్ రెడ్డి, జానయ్య, లక్ష ్మణ్, యాదయ్య, శ్రీనివాస్ చారి, లింగయ్య, మల్లేష్, రమణారెడ్డి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రమావత్ బాలాజీని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన బుసిరెడ్డి

**పెద్దవూర జనవరి 5 ప్రభాతవార్త**



గత కొన్ని రోజులుగా మలక్ పేట యశోదా హాస్పిటల్ నందు కోమటికుంట తండా వాస్తవ్యులు అయినటువంటి రమావత్ బాలాజి అనారోగ్యంతో బాధపడుతున్నారని రవి నాయక్, రమేష్ నాయక్ ల ద్వారా తెలిసిన వెంటనే బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హైదరాబాదులో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో రమావత్ రవి నాయక్, రమావత్ రమేష్ నాయక్,మాజీ సర్పంచ్ బనావత్ శంకర్ నాయక్,కిరణ్ నాయక్,రమావత్ సందీప్ నాయక్,బనావత్ పవన్ నాయక్,రమావత్ తరుణ్ నాయక్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురి ఆరోగ్యం మెరుగుపడుతుంది

**మర్రిగూడ జనవరి 05(ప్రభాతవార్త):**

మర్రిగూడ మండలం రాజపేట తండా గ్రామపంచాయతీ పరిధిలో కె.వి.ఆర్ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మహారక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి సంస్థ చైర్మన్, గ్రామ సర్పంచ్ కోడాల వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు. రక్తదానం వల్ల దాత ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. యువత రక్తదానానికి ముందుకు రావాలి" అని



పిలుపునిచ్చారు. హైదరాబాద్ నాగోల్ చౌరస్తాలోని ఎస్.ఎల్.ఎం.ఎస్ బ్లడ్ సెంటర్ నిర్వాహకులు శిబిరంలో పాల్గొని యువత నుండి రక్తాన్ని సేకరించారు. పెద్ద సంఖ్యలో యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా (యాక్సిడెంట్ బెనిఫిట్) కింద ఇన్సూరెన్స్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు సర్పంచ్ కోడాల వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా దాతలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు కోడాల అల్వాల్‌రెడ్డి, బుచ్చా నాయక్, రవి అంజిరెడ్డి, సుధీర్, నయీమ్, రవి, దేవేందర్, వెంకటేష్, వినోద్‌కుమార్, మోహన్, రాజశేఖర్, అశోకు, కృష్ణ, నరేష్, శివ, ప్రణీత్, అనుష, స్నేహ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**మర్రిగూడ జనవరి 05 ప్రభాత వా:**

గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు యరగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ తెలిపారు. సోమవారం యరగండ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పాటు గ్రామ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, వి.బి.కేలు, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, అంగన్వాడి, ఉపాధి హామీ, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, వార్డు సభ్యులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ యాదవ్ మాట్లాడుతూ



గ్రామంలో విద్య, వైద్యం, మౌలిక వసతులు, మహిళల ఆర్థికాభివృద్ధితో పాటు అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఏ శాఖలోనైనా లోటుపాట్లు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉప సర్పంచ్ చామకూర కృష్ణమ్మ, వార్డు సభ్యులు దాదె సుమలత, ముద్దం వెంకటయ్య, ఉప్పునూతల అబ్బయ్య, అయితగోని జయమ్మ, వల్లంల యాదయ్య, గుడ్ల రజిత, అందుగుల శ్రీనివాస్, పల్లేటి వెంకటయ్య, ఆకారపు శ్రీను, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నాయకుల ఫిర్యాదులను పరిశీలించి చర్యలను తీసుకుంటాం...

**చండూరు,జనవరి5,ప్రభాతవార్త:**

ముసాయిదా ఓటరు జాబితాపై ఓటర్లు,రాజకీయ నాయకుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మల్లేశం అన్నారు.సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వివిద రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో వారి అభిప్రాయాలను తీసుకున్నారు.వార్డులవారిగా ఓట్లను బి.ఎల్.ఓ.లద్వారా రీఎంక్వైరీ చేయించాలని,మరణించినవారి ఓట్లను తొలగించాలని, ఇతర గ్రామాలకు చెందిన ఓట్లు నమోదై ఉన్నచో వాటిని తొలగించాలని, డబుల్



ఓటర్లు ఉన్నట్లయితే వాటిని తొలగించాలని నాయకులు అన్నారు.అదేవిదంగా ఓటరు నివసిస్తున్న ప్రాంతానికి సమీపంలోనే ఓటు కొనసాగించాలని,పాత వార్డు సరిహద్దుల ప్రకారమే మ్యాపింగ్ చేయాలని,కొత్త ఓటర్లు తమ స్వంత వార్డు కాకుండా ఇతర వార్డుల్లో మ్యాపింగ్ అయ్యారనివారిని వారి స్వంత వార్డులకు మార్చాలని నాయకులు కమిషనర్ దృష్టికి తెచ్చారు.తమకు అందిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంత చంద్రశేఖర్,కోడి శ్రీనివాసులు, సుల్లగంటి మల్లేష్,సంజయ్,దర్మేందర్,జనార్ధన్,బీజేపీ నాయకుడు పందుల సత్యం,టిడిపి నాయకులు షరీఫ్,గంట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**చండూరు,జనవరి5,ప్రభాతవార్త:**

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చండూర్ ఎంపీడీవో బండి యాదగిరి అన్నారు.సోమవారం నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచులకు మండల అధికారులతో పరిచయ వేదిక నిర్వహించారు.శాఖలవారీగా అధికారులను సర్పంచులకు పరిచయం చేయించారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను ఎంపీడీవో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ యాదగిరి మాట్లాడుతూ సర్పంచ్ పదవి బాధ్యతాయుతమైనదని గెలిచిన సర్పంచులందరూ ప్రజలను కలుపుకుపోతూ



ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు.నూతనంగా గెలిచిన సర్పంచులకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉట్కూరి. సుధాకర్‌రెడ్డి,ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు,పడమటితాళ్ల గ్రామ సర్పంచ్ గాలెంక రాంబాబు,చామలపల్లి సర్పంచ్ ముదిగొండ రామాంజనేయులు,ఉడతల పల్లి సర్పంచ్ కావలి శివాని సురేష్,తాస్కాని గూడెం సర్పంచ్ కొండ రజిత రవి,గుండ్రపల్లి సర్పంచ్ ఉజ్జిని ఉష అనిల్‌రావు,ఇడికూడ సర్పంచ్ పాల్వాయి రమాదేవి శ్రవణ్ కుమార్ రెడ్డి,గొల్లగూడెం సర్పంచ్ రావుల రజిత రవి,ధోని పాముల సర్పంచ్ దాసరి అలివేలు స్వామి,శిర్దపల్లీ సర్పంచ్ దామెర రాములు, నేర్మట సర్పంచ్ నారపాక వసంత, తుమ్మలపల్లి సర్పంచ్ బోయపల్లి రాజు,చొప్పరివారిగూడెం సర్పంచ్ జాల వెంకన్నయాదవ్ ,బంగారిగడ్డ సర్పంచ్ బోయపల్లి సునీత శీను,తిమ్మారెడ్డి గూడెం సర్పంచ్.కొండారెడ్డి అనిత ,కస్తాల సర్పంచ్ లేదన్న సత్యనారాయణ,పుల్లెంల సర్పంచ్ ముక్కాబుల వెంకన్న , కొండాపురం సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్,బోడంగిపర్తి బొమ్మల సుగుణమ్మ,జోగుగూడెం గ్రామ సర్పంచ్ ఆలేటి యాదయ్య,మండల అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడులు

**నల్లబెల్లి, జనవరి 05, ప్రభాతవార్త**

ఉద్యానవన శాఖ సూచలు సలహాలతో ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే అన్నదాతలు అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానవన శాఖ రీసెర్చ్ సెంటర్ మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ పేర్కొన్నారు. కొండాపూర్ గ్రామంలో మిరప పంట క్షేత్రస్థాయి పరిశీలించడంతోపాటు మిరప పంటకు వచ్చే తెగుళ్ళకు సంబంధించిన నివారణ చర్యలను కల్పించారు.




## కొట్టాల గ్రామపంచాయతీలో స్వచ్ఛ భారత్

**మర్రిగూడజనవరి 05 ప్రభాతవా**



కొట్టాల గ్రామపంచాయతీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని గ్రామ ప్రజల సమక్షంలో శుక్రవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామం లోని రోడ్ల ఇరువైపులా పెరిగిన గడ్డి, కంప ముక్కలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. దీంతో గ్రామం మరింత పరిశుభ్రంగా మారింది. అదేవిధంగా గ్రామంలో అవసరమైన ప్రాంతాల్లో కొత్తగా వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. వీధిలైట్ల ఏర్పాటుతో రాత్రి సమయంలో ప్రజలకు భద్రత పెరగడంతో పాటు గ్రామానికి మరింత వెలుగులు వచ్చాయి. ఈ సందర్భంగా సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, కొట్టాల గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ లింగయ్య సాగర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## మర్రిగూడలో వీధి కుక్కల బెడదకు చెక్
## ప్రజలకు ఊరట కలిగించిన సర్పంచ్

**మర్రిగూడ:జనవరి 05ప్రభాతవా**



మర్రిగూడ గ్రామంలో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలకు ఊరట లభించింది. సోమవారం గ్రామ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి వీధి కుక్కలను పట్టుకుని సుదూర ప్రాంతాలకు తరలించారు. సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, మాట్లాడుతూ, వీధి కుక్కలు బాటసారులపై దాడులు చేయడంతో పాటు మేకలు, గొర్రెలను గాయపరుస్తూ గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని తెలిపారు. గ్రామస్థుల నుంచి వచ్చిన పలువురు ఫిర్యాదులు, విజ్ఞప్తుల మేరకే ఈ చర్యలు చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని సర్పంచ్ అభ్యర్థిగా హామీ ఇచ్చారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మండలం వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టమైన అమలు

### హెల్మెట్, డాక్యుమెంట్లు తప్పనిసరి - ఎస్సై

**మర్రిగూడ /గట్టుప్పల్, జనవరి 5 (ప్రభాత వార్త):**



నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించడంతో పాటు ప్రజల ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తామని గట్టుప్పల్ ఎస్సై ఎం. సంజీవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మైనర్ పిల్లలతో వాహనాలు నడిపించడం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు వెలుగులోకి వస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పీయూసీ వంటి డాక్యుమెంట్లు కలిగి ఉండాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించి సురక్షిత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చని ఎస్సై సంజీవరెడ్డి పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాలు, ఆరోగ్యం పట్ల అవగాహన

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 05



అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామాలలో గర్భవతులు బాలింతలు మరియు చిన్నారులకు అవసరమైన పోషకాహారాలను అందించడంతోపాటు వారికి ఆరోగ్య సమస్యలపై పౌష్టికాహార విలువలపై ప్రతినిత్యం అవగాహన కల్పిస్తూ చిన్నారులకు ప్రాథమిక విద్యను అందజేయడంలో అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయని నార్కట్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ అన్నారు. భారతదేశంలో పోషకాహార



ఫలితాలను మెరుగుపరచడానికి సమాజ నిర్మాణం మరియు జవాబు దారీతనాన్ని బలోపేతం చేయడానికి కమ్యూనిటీ బెస్ట్ ఈవెంట్స్ కార్యక్రమాలను అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తూ ఉంటారు. కార్యక్రమాలలో భాగంగా సోమవారం నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని 13వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కమ్యూని కమ్యూనిటీ బెస్ట్ ఈవెంట్స్ లో స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులతో సరదాగా కాసేపు గడిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందుతున్న పోషకాహారం గర్భవతులకు బాలింతలకు అందుతున్న సేవలు గురించి ఆయన వివరిస్తూ ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ, అంగన్వాడి టీచర్లు, చిన్నారులు,గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచి ఔదార్యం..

### విద్యార్థులకు రూ.15వేల విలువైన యూనిఫామ్ స్పోర్ట్స్ అందజేత..

**కట్టంగూర్, జనవరి 5, ప్రభాతవార్త,** ఇటీవల మల్లారం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్ మల్లారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సుమారుగా రూ. 15వేల విలువైన స్పోర్ట్స్ యూనిఫామ్ ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కట్టంగూర్ మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మెటి తిరుమలేష్ పట్టుదలకు గ్రామస్తుల సహకారం తోడైతేనే ఇటువంటి విజయం సాధ్యమైందని, విద్యార్థులను మరింత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతా మని హామీ ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను 2 నుండి 32 చేయడం అనితర సాధ్యమైన విజయమని దీనికి మనమందరం గర్వపడాల న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మండల టిఆర్ఎస్ నాయకులు పెద్ది బాల



నరసింహగౌడ్ పాఠశాల విద్యానిధి కి రూ. 20వేలు, ఉపసర్పంచ్ దండెంపల్లి జగదీష్ గౌడ్ రూ.10వేలు, గాదగోని పరమేష్ గౌడ్సౌజన్య రూ. 5వేలు, పెద్ది వెంకన్న గౌడ్కావేరి రూ. 3వేలు, గాధగోని సతీష్ గౌడ్ ధనమ్మ రూ.2వేలు, గాదగోని నాగరాజు గౌడ్కవిత రూ. 2వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మన్నె వెంకటేష్, మాజీ సర్పంచ్ దాసరి సంజయ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ శైలజ, ఉపాధ్యాయులు షరీఫుద్దీన్, అంగన్వాడీ టీచర్ చంద్రమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పోటీల్లో సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 05



జాతీయ రహదారి భద్రతా మాసం 2026 సందర్భంగా నల్గొండ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణ స్థాయిలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ నెల 3న నల్గొండ పట్టణంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో సెయింట్ మేరీ స్కూల్ సీబీఎస్సీ చర్లపల్లి విద్యార్థులు భద్రతా మాసం 2026 డ్రాయింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు సాహితి, మేఘన, అక్షిత్, బవ్య శ్రీ 10వ తరగతి, తీక్షణ 9వ తరగతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు నల్గొండ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చేతుల మీదుగా ట్రోఫీ మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేయబ డ్డాయి. “వీరు సీనియర్ విభాగంలో మొదటి బహుమతి సాధించడం పాఠశాలకు గర్వకారణం అని విద్యార్థుల ఈ విజయం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ బాలా హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## గౌడల రాజకీయ ఐక్యతతోనే బలమైన ప్రాతినిధ్యం సాధ్యం

**చిట్యాల రూరల్, జనవరి 05, ప్రభాతవార్త :** రాజకీయ పార్టీలకు అతీతంగా గౌడ కులస్తులు ఐక్యంగా నిలబడి, రాజకీయ రంగంలో తమకు తగిన స్థాయిలో ప్రాతినిధ్యం పెంచుకునేందుకు సమిష్టిగా కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గౌడలు రాజకీయంగా మరింత బలోపేతం కావాల్సిన సమయం ఆసన్నమైందని, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికలతో అడుగులు వేయాలని అభిప్రాయపడ్డారు. చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో ఈనెల 11న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులకు సోమవారం కౌండిన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్తో పాటు వార్డు సభ్యులు సురిగి స్వప్న లింగస్వామి గౌడ్, అంతటి జ్యోతి నరేష్ గౌడ్, పాలెం శ్రీకాంత్ గౌడ్లను పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బాధ్యతను సద్వినియోగం చేసుకుంటూ ప్రజాప్రతినిధులు నిజాయితీగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలిపారు. సామాజిక ఐక్యతతో పాటు రాజకీయ అవగాహన పెంపొందించుకుంటేనే గౌడల రాజకీయ ఎదుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల నుంచి ఉన్నత స్థాయి రాజకీయాల వరకు గౌడ కులస్తులకు తగిన ప్రాతినిధ్యం రావాలంటే సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కౌండిన్య యువజన సంఘం అధ్యక్షుడు సురిగి లింగస్వామి గౌడ్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం (గౌడ సంఘం)కు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటాన్ని బహుకరించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు, త్యాగాలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు బొంగు వెంకటేశం గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పాలెం మల్లేష్ గౌడ్, కౌండిన్య యువజన సంఘం అధ్యక్షుడు సురిగి లింగస్వామి గౌడ్, ఉపాధ్యక్షుడు పాలెం అశోక్ గౌడ్, మునుకుంట్ల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి బొంగు శ్రీను గౌడ్, సహాయ కార్యదర్శి కొడతం లింగస్వామి, కోశాధికారి పంతంగి గణేష్, బొడ్డు గణేష్, కార్యవర్గ సభ్యులు గోపగోని శ్రీనివాస్, శంకర్, పాలెం వెంకటేష్, యాదయ్య, నరసింహ, రమేష్, సురిగి అశోక్, బియ్యపు సాయిరాం, మునుకుంట్ల నవీన్, బూరుగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.






## జిల్లాస్థాయిలో చిగురించిన చిన్నారులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 05



యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఖిచిగురుఖి కార్యక్రమంలో భాగంగా నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలో అందరి మన్ననలు పొందారు. డాన్స్ పోటీలలో చక్కటి నృత్య ప్రదర్శన చేసి జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని గెలుచుకున్నారు. పాఠశాలకు ప్రాతినిధ్యం వహిస్తూ చిగురు కార్యక్రమంలో జిల్లా స్థాయి మొదటి స్థానాన్ని పొందినందుకు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా తమ విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నామని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 05



నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎల్లెందుల లింగస్వామి, సీనియర్ నాయకులు సాగర్ల సైదులు ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ శ్రీశైలంగా ప్రసిద్ధిగాంచిన నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ల సైదులకు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసిన మర్రి రాజరత్నం

**కట్టంగూర్, జనవరి 5, ప్రభాతవార్త,** నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బడుగు చంద్రశేఖర్ ను కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి రాజారత్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్కు బొకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## మండల విద్యాశాఖ అధికారులు నెలలో వారి పరిధిలోని పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించాలి

ముందస్తు అనుమతి లేకుండా ఉపాధ్యాయులు, ఎంఈఓ లు సెలవు పై వెళ్ల కూడదు ,జిల్లాలో టాయిలెట్ లేని పాఠశాల ఉండరాదని , విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడంలో భాగంగా హెడ్మాస్టర్లతో తరచూ సమీక్షలు నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్





**నల్లగొండ. ప్రభాతవార్త. ప్రతినిధి. జనవరి 5** సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యాశాఖ ద్వారా అమలు చేస్తున్న పీఎం శ్రీ పాఠశాలలు, టాయిలెట్స్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు . రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద పాఠశాల విద్యార్థులకు మంజూరు చేసిన నిధులన్ని సద్వినియోగమయ్యాలా చూడాలని, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్, బాలికల ఆరోగ్యం, శానిటేషన్, సైన్స్, మ్యాథ్స్, సర్కిల్స్ నిర్వహణ, ఎక్స్పోజర్ విజిట్లు, స్పోర్ట్స్ మెటీరియల్, స్కౌట్స్ అండ్ గైడ్స్, స్వెల్ఫ్ డిఫెన్సె,మాక్ పార్లమెంట్ నిర్వహణ, సేఫ్టీ క్లబ్బుల ఏర్పాటు, టీచర్ పేరెంట్స్ మీటింగ్ లు, తదితర విషయాలపై సమగ్రంగా సమీక్షించారు. బాలికల హైజీన్,శానిటేషన్ ఆరోగ్యం విషయంలో రాజీ పడ వద్దని, మ్యాథ్స్, సైన్స్ సర్కిల్ల వల్ల నూతన ఆవిష్కరణలు చేసే విధంగా విద్యార్థులను తయారు చేయాలని, విద్యార్థులకు ప్రఖ్యాత ప్రదేశాలు,స్థలాలు సందర్శించడం ద్వారా సమాజంపై అవగాహన కలిగే విధంగా ఎక్స్పోజర్ విజిట్లు నిర్వహించాలని, వీటిని నెల 17, 18 లో పూర్తి చేయాలన్నారు. స్పోర్ట్స్ మెటీరియల్, స్కౌట్స్ అండ్ గేమ్ మెటీరియల్ నాణ్యతతో ఉండాలన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు మంజూరు చేసిన మెటీరియల్ అంతా సరిచూసుకోవాలని, జిల్లాలో ఇంకా మెటీరియల్ తెప్పించని పాఠశాలలన్నీ ఈ నెల పది లోపల తెప్పించడమే కాకుండా, స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. స్వెల్ఫ్ మాక్ పార్లమెంట్ తదితర కార్యక్రమాలను ద్వారా మహిళా విద్యను ప్రోత్సహించేందుకు పరోక్షంగా ఉపయోగపడతాయని, సేఫ్టీ క్లబ్ ల నిర్వహణ, ఆయా అంశాలపై నిష్ణాతులను పిలిపించి విద్యార్థులకు సెమినార్లు ఏర్పాటు చేయాలని, పాఠశాల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతి పాఠశాలలో వాల్ ను ఏర్పాటు చేసి వారికి నచ్చిన విధంగా బొమ్మలేసేలా చూడాలన్నారు. తల్లిదండ్రుల సమావేశాలను అర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. చిన్నచిన్న కారణాలవల్ల జిల్లాలో మూతబడిన టాయిలెట్స్ అన్నింటిని తిరిగి వినియోగం లోకి తెచ్చేందుకు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా అంచనాలు వేయించి సమర్పించాలని, జిల్లాలో టాయిలెట్ లేని పాఠశాల అన్నది ఉండకూడదని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఎంఈఓ లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా సదస్సు

నల్గొండ రూరల్ జనవరి 05 ప్రభాతవార్త:





జాతీయ రోడ్డు భద్ర త మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు, నల్గొండ పట్టణంలోని పోప్ పాల్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ రమేష్ హాజరై మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని, వాటిని కట్టుబాటుగా పాటిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాల్లో సీట్‌బెల్ట్ వినియోగించాలి, వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రాణాపాయాలు, అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డుపై ఉన్న సూచిక బోర్డుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డును దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాదచారుల భద్రత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.“రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత” అనే నినాదాన్ని విద్యార్థులు తమ దైనందిన జీవితంలో అమలు చేయాలని, తమ కుటుంబ సభ్యులు మరియు మిత్రులకు కూడా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ సైదులు, డిటీఆర్బి రిటైర్ సిఐ అంజయ్య, పాఠశాల ప్రిన్సిపాల్, రవి, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

పాలడుగు అజయ్

**నల్గొండ రూరల్ జనవరి 05, ప్రభాతవార్త:** నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ జిల్లపల్లి రేణుక రాజు భూ వివాదానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న ఆరోపణలలో ఎలాంటి నిజం లేదని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలడుగు అజయ్ అన్నారు. సోమవారం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్ జిల్లపల్లి రేణుక రాజు, అదే గ్రామానికి చెందిన నారబోయిన నరసింహ అనే ఇద్దరు వ్యక్తులు కూడా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారేనని అన్నారు. వారిద్దరి మధ్యనే భూ వివాదం నడుస్తుండగా కాంగ్రెస్ పార్టీపై కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి రావాలని జిల్లపల్లి రేణుకను ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపించడం శోచనీయమన్నారు. గ్రామంలో భూవివాదానికి సంబంధించి కావాలనే ఆమె కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. గ్రామ సర్పంచ్ రేణుకను కాంగ్రెస్ పార్టీలో చేరాలని తాము ఎన్నడూ ఆమెను సంప్రదించలేదని స్పష్టం చేశారు. ఆమె భూవివాదానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీపై కావాలనే అసత్య ఆరోపణలు చేస్తుందని తెలిపారు. కొత్తపల్లి గ్రామ సర్పంచ్ భూ వివాదానికి, కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, కావాలని ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క భూపాల్ రాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వినయ్, కాంగ్రెస్ నాయకులు పగిడి విగ్నేష్, బోధనపు రాంరెడ్డి, రొమ్ముల నాగయ్య తదితరులు పాల్గొన్నారు



## నల్లగొండ వార్త

## ప్రపంచ తెలుగు మహా సభల్లో పాల్గొన్న ఎన్ జి కళాశాల అధ్యాపకుడు డాక్టర్ టంగుటూరి సైదులు

నల్గొండ టౌన్ జనవరి 05, ప్రభాతవార్త:





ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో గుంటూరులో జరుగుతున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు 2026 కార్యక్రమంలో చందుపట్ల గ్రామానికి చెందిన నాగార్జున డిగ్రీ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు డాక్టర్ టంగుటూరి సైదులు పాల్గొన్నారు. సమాజంలో తగ్గిపోతున్న మానవతా విలువలు ఆచార సాంప్రదాయాలు గురించి మాట్లాడారు. అనంతరం శ్రీ జాషువా, కరుణశ్రీ వేదికలపై తెలుగు తల్లికి సహస్ర కవిత నిరాజనం కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. సైదులును మెడల్ మరియు అభినందన ప్రశంసా పత్రం ఇచ్చి నిర్వాహకులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, వైస్ ప్రిన్సిపాళ్ళు డా. పి. రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్ తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెన్నెల్లడి శ్రీధర్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## మంత్రి కోమటిరెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేద్దాం

నలగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్



**జనవరి 5 ప్రభాతవార్త తిప్పర్తి** గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేద్దామని నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు. తిప్పర్తి మండలం లోని జొన్నలగడ్డ గూడెం . బండ వారి గూడెం గ్రామపంచాయతీ లోని రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి నిధులతో 15 లక్షల రూపాయల నూతనంగా వంతెన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ అనురాధ వెంకట్రాంరెడ్డి తో కలిసి నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. తిప్పర్తి మాజీ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సహకారంతో తిప్పర్తి మండలం లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అన్నారు గ్రామాల అభివృద్ధి కొరకు మంత్రి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు మండల అభివృద్ధి కొరకు శరవేగంగా పనులు జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డేవిడ్ రాజు. దేవయ్య. లీలమ్మ వెంకన్న. కమ్మల రాజశేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు అందుబాటులో యూరియా

**బీబీనగర్, జనవరి 5 ప్రభాతవార్త:**

రైతుల కోసం అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉన్నదని, ఎలాంటి కొరత లేకుండా రైతులకు అందిస్తున్నట్లు వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యూరియా పంపిణీ కేంద్రాన్ని సోమవారం ఆమె తనకి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని, అవసరమైన మేరకు యూరియాను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రైతులు యూరియా యాప్ ద్వారా తమకు కావాల్సిన యూరియా పొందవచ్చని తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి కావలసిన సలహాలు సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువచ్చి, సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.



## వెనిజులా అధ్యక్షులు మదురోను విడుదల చేయాలి

**భువనగిరి రూరల్ జనవరి 5 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ న్యాయస్థానానికి భిన్నంగా అక్రమంగా అరెస్టు చేసిన వెనిజులా అధ్యక్షులు మదురోను వెంటనే విడుదల చేయాలని,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. అంతర్జాతీయ న్యాయస్థానాలకు లోబడి ఎవరైనా ఉండాలని దానికి భిన్నంగా సామ్రాజ్యవాద దోరనులను అవలంబిస్తు స్వేచ్ఛను హరింపజేసే చర్యలను ఖండించాలని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సామ్రాజ్యవాద చర్యలపై ప్రపంచవ్యాప్తంగా విద్యార్థి, మేధావి, మహిళ, యువజనులు, ప్రపంచ శాంతిని కోరుకునే వారందరూ ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా మద్దతు ప్రకటించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా పెత్తనం చెలాయిస్తూ ఇరాన్ నుంచి వెనిజుల వరకు అహంకారాన్ని ప్రదర్శిస్తున్న అమెరికా ట్రంప్ విధానాలు ప్రపంచ శాంతికి భంగం కలిగించే చర్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య, బొల్లెపల్లి కుమార్, తడక మోహన్, పాల్వంచ జగ్గయ్య ,ఎండి నేహాల్, సీసా శ్రీనివాస్ ,సూద గాని శ్రీహరి ,చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్లీనర్ కిట్లు పంపిణీ

**ఆత్మకూరు ( ఎం)జనవరి 5 ప్రభాతవార్త:**

ఆత్మకూరు బ్రిలియంట్ స్కూల్ లో ఎన్ఆర్ఐ గుమ్మి దయానంద్ రెడ్డి విద్యార్థులకు టూత్ బ్రష్ పేస్ట్ టంగ్ క్లీనర్ కిట్లు గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేసారు మరియు విద్యార్థులకు నేతాజీకి యువజన మండలి సభ్యులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసారు విద్యార్థులకు దంత సంరక్షణ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచంద్రరాజు అధ్యక్షత వహించారు పాఠశాల ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఎన్నారై ఏనుగు వెంకటరామిరెడ్డి గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు యువజన మండలి అధ్యక్షులు మురళీకృష్ణ శంతన్ రాజు తదితరులు పాల్గొన్నారు



## టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆత్మకూర్ ఎం ,డిసెంబరు 5 ప్రభాతవార్త :**

మండలంలోమండల కేంద్రంలో ఎంపీడీవో టీఎస్ యుటిఎఫ్ కేలండర్ ను ఎంపీడీవో రాములు నాయక్ సోమవారం నాడు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ బడుల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరుతూ ఉపాధ్యాయు లు అందరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నాను ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి సోమయ్య కార్యదర్శి దొడ్డి రవి కోశాధికారి జి శ్రీను సీనియర్ నాయకుడు దడిపెల్లి వెంకన్న సత్యం తదితరులు పాల్గొన్నారు



## స్వామి వివేకానంద సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక

**గుండాల జనవరి 5 ప్రభాతవార్త**

:మారం గ్రామంలో స్వామి వివేకానంద సేవా సమితి నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో సమితి నూతన అధ్యక్షుడిగా ఈరసరపు మహేష్ గౌడ్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన సేవా సమితి వ్యవస్థాపకులు పిట్టల నరేష్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన మాజీ అధ్యక్షులు కన్నెబోయిన యాదగిరి, కమిటీ సలహాదారులు ఎలగందుల శ్రీధర్ ప్రజాపతి, మదూరి నరేష్ రెడ్డి, కనగంటి రుద్రేశ్, కనగంటి సందీప్ లకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు, యువతను సమన్వయం చేసుకొని ప్రజాహిత స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.



## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి**

**భువనగిరి రూరల్ జనవరి 5 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ట్రాన్స్పోర్ట్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రహదారులభద్రతపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి వి. మాధవిలత మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని, లైసెన్స్ లేకుండా నడిపితే చట్టపరంగా శిక్ష అనుభవించడమే కాకుండా ఏదైనా ప్రమాదము జరిగినట్లయితే కుటుంబానికి దూరం కావాల్సి వస్తుందని, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, అధికంగా రోడ్డు యాక్సిడెంట్ కేసులు నమోదు అవుతున్నాయని దీనిపై న్యాయ సేవా సంస్థ ద్వారా హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాద బాధితులకు ఏర్పాటు చేసిన పథకముపై ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించి న్యాయ సహాయం కావాల్సిన వారికి ఉచిత సలహాలు సూచనలు అందిస్తామని తెలిపారు. ఆక్సిడెంట్ కేసులలో నష్టపరిహారం కోసం న్యాయ సేవా సంస్థను ఆశ్రయించవచ్చని తెలిపారు. అనంతరం ఎఎంవిఐ హర్షవర్ధన్ రెడ్డి మోటార్ వెహికల్ చట్టాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు స్టూడెంట్ కౌన్సిలర్ రాధిక లెక్చరర్లు పాల్గొన్నారు.






## రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య కార్యవర్గ సభ్యుడిగా వాకిటి సంజీవ రెడ్డి నియామకం

**బీబీనగర్,జనవరి 1 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ వాకిటి సంజీవ రెడ్డిని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించినట్లు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూదిపాల విజయపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా అనునిత్యం పనిచేస్తూ రైతు ఉద్యమాల్లో అనుభవం కలిగిన వాకిటి సంజీవ రెడ్డి సేవలు రాష్ట్ర రైతాంగానికి మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండేళ్ల కాలపరిమితికి ఆయన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతారని, ఈ సమయంలో తెలంగాణ రైతుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు తెలిపారురాష్ట్ర రైతు సంఘాల సమైక్య నూతన కార్యవర్గ సభ్యులుగా నియామకం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వాకిటి సంజీవరెడ్డి తాను అనునిత్యం రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. రైతులకు ఏ కష్టం వచ్చినా తాను ముందు వరుసలో ఉండి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. రైతులు తనను గుర్తించి పిఎసిఎస్ డైరెక్టర్ గా చైర్మన్ సహకరించిన ఎన్నుకొని సహకరించిన ప్రతి రైతుకు రుణపడి ఉంటానని తెలిపారు. తన పదవులు లేకున్నా రైతుల కోసం వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళల ఆత్మగౌరవం ఇనుమడింపు

**బీబీనగర్, జనవరి 5 ప్రభాతవార్త:**

మహిళల ఆత్మ గౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందని రాముని గుండ్ల తండా సర్పంచ్ బానోత్ గోపి నాయక్ అన్నారు. మండలంలోని రాముని గుండ్ల తండా గ్రామంలో సోమవారం మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. ఉప సర్పంచ్ భానోత్ శ్రావణి శ్రీనివాస్ నాయక్ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.



## వెల్లంకిలో లైబ్రరీని సందర్శించిన పోచంపల్లి లిడేల్ స్కూల్ విద్యార్థులు

**రామన్నపేట, జనవరి 5 ప్రభాతవామ్మండలంలోని**

వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కూరెళ్ల విఠలాచార్య ఏర్పాటు చేసిన లైబ్రరీని యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన లిడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సోమవారం సందర్శించారు. వెల్లంకి గ్రామానికి చెందిన కర్నాటి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కర్నాటి శ్రవణ్ కుమార్ విఠలాచార్యను శాలువాతో సన్మానించి గ్రంథాలయం కోసం పుస్తకాలను, వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుమతిగా అందజేశారు. . ఇలాంటి మరెన్నో స్కూల్స్ ఏర్పాటు చేసి తమ గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు కర్నాటి మహదేవ్, కర్నాటి నరసింహ,గంజి భాస్కర్, లైబ్రేరియన్ తాటిపాముల స్వామి, వనం శిరీష, స్కూలు ప్రిన్సిపాల్ కాశీనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ ముఖచిత్రం మారుస్తున్న సర్పంచ్ ఎలికట్టే భరత్

**ములపల్లి,జనవరి 5ప్రభాత వాలక్ష్మీ మ్రేవిగూడెం**

గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఎలికట్టే భరత్ బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా, ప్రజల సమస్యలే అజెండాగా గ్రామాభివృద్ధికి దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.గ్రామ పరిధిలోని సమస్యలను స్వయంగా పరిశీలిస్తూ, వాటి పరిష్కారానికి గ్రామ పాలకవర్గంతో సమన్వయంతో కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. ముఖ్యంగా



గ్రామంలోని పలు కాలనీల్లో పేరుకుపోయిన మురికి కాలువలను శుభ్రపరచడం, ట్రాక్టర్ ద్వారా చెత్తను తొలగించడం వంటి చర్యలతో పారిశుధ్యానికి పెద్దపీట వేశారు. మాటలకే పరిమితం కాకుండా పనుల్లోనే అభివృద్ధిని చూపిస్తున్న సర్పంచ్ ఎలికట్టే భరత్ మరియు గ్రామ పాలకవర్గానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## మహిళల అభివృద్ధికి సమాఖ్య సంఘాలు కృషి చేయాలి

**మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త**

సమభావన సంఘాల సభ్యుల అభివృద్ధికి సమాఖ్యలు పని చేయాలని కాల్వపల్లి సర్పంచ్ జక్కల రమణమ్మ యల్లయ్య యాదవ్ లు అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామ పరి ధిలో సంఘ బంధాల మహిళలకు చీరల పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ గోవిందు చిట్టెమ్మ, సీసీ మురళి, వివో ఏ చెన్నబోయిన మంజుల, పంచాయతీ కార్యదర్శి లావణ్య, మాజీ ఎంపిటిసి జట్టి లింగయ్య, చిన్నబోయిన వీరయ్య, చింతకాయల సైదులు, దుండిగల వెంకటమ్మ,



తలకొప్పుల రవీందర్, నూకవంగ సైదమ్మ, అంగన్వాడి టీచర్ ఇంద్రపల్లి సైదమ్మ, సయ్యద్ జానీ, చెన్నబోయిన కోటయ్య, సైదులు,మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

**మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త**

వెనిజులా పై అమెరికా చేస్తున్న దురాక్రమనను ఆపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డిలు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సాగర్ రోడ్డులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనిజుల దేశంలో అధికార మార్పు తెచ్చేందుకు ఆ దేశ అధ్యక్షులు మధురో ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు అమెరికా ప్రభుత్వం కుటిలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రపంచ శాంతి కాముకుడిగా గొప్పలు జరుపుకుంటున్న డోనాల్డ్ ట్రంప్ పక్క దేశాలపై బాంబు దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం దురాక్రమలను దేశ పౌరులు ఖండించాలని పిలుపునిచ్చారు.



అమెరికా దురాక్రమనను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు బి ఎం నాయుడు, మంద రాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, యూనియన్ అధ్యక్షులు పాషా, గోవర్ధన్ రెడ్డి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి



**మిర్యాలగూడ, జనవరి 5. ప్రభాతవార్త:.**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి వాటి అమలును గాలికి వదిలేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి రాబోయే మున్సి పల్ ఎన్నికల్లో మిర్యాలగూడ పట్టణంలో బారాస ( గులాబి )జెండా ఎగురవేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు దైద సత్యం సోమవారం సుమారు 500 మంది తమ అనుచరులతో కలిసి స్థానిక బారాస కార్యాలయంలో పార్టీ రాష్ట్ర యువజన నాయకులు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బారాసలో చేరారు. 34,35 వార్డుల పార్టీ ఇన్చార్జిలు కోలా రామస్వామి, దైద వెంకటేష్, డివిపి సుబ్బారావు ల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన షేక్ గౌస్, నందిపాటి నరేష్, దైద శ్రీకాంత్, దైద సంపత్, బొంగరాల నాగయ్య, దైద వెంకటేష్, రవికిషోర్, శరత్ కుమార్, విజయ కుమారి అధికారులకు గులాబీ కండు వా లు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారాస మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు హయాంలో పట్టణ అభివృద్ధికి 76 కోట్ల రూపాయల విలువగల పనులకు టెండర్లు పూర్తి చేసినప్పటికీ పనులు చేయకుండా రాజకీయ కక్షతో పట్టణాభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటి పట్టణంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, పై వంతెన పనులకు ఏడాది క్రితం శంకుస్థాపన చేసినప్పటికీ వాటి పనులు ఇప్పటివరకు ప్రారంభించలేదన్నారు. పట్టణాభివృద్ధి పట్టని అధికార కాంగ్రెస్ పార్టీకి రాబోయే మున్సి పల్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అన్న భీమోజు నాగార్జున చారి, ఎడవె ల్లి శ్రీనివాస్ రెడ్డి,పెద్ది శ్రీనివాస్ గౌడ్, చిరంజీవి లింగయ్య నాగభూషణం, సైదులు, భాస్కర్, మొండి కత్తి లింగన్న, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణికుమార్ తదితరులున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కండి

**మిర్యాలగూడ, జనవరి 5. ప్రభాతవార్త:**

త్వరలో జరగనున్న మున్సి పల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని యువజన కాంగ్రెస్ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో జరిగిన పార్టీ నియోజకవర్గస్థాయి కార్యనిర్వాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జ క్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి పిలుపుమేరకు మున్సి పల్ ఎన్నికలకు కార్యకర్తలను సమయత్వం చేయడంలో భాగంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పట్టణ మున్సి పల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకునేలా కృషి చేయాలన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు





కార్యకర్తలు ఎన్నికల్లో పోటీ చేసి పలువురు విజయం సాధించారని, అలాగే ఎన్నికల్లో ఓటమి చెందిన నాయకులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని విత్ ఐవైసీ యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కమిటీ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త



## నీటి సమస్యకు పరిష్కారం

**మాడుగులపల్లి, జనవరి 05ప్రభాత వా**



మండలంలోని, గజలా పురం గ్రామంలో, కొన్ని వార్డులలో నీటి సరఫరాలో అంతరాయం ఉండగా, ఇట్టి విషయం పై సర్పంచ్ బ్రాహ్మనుల రోజా, ఉప సర్పంచ్ ఉగ్గిడి సన్యారాయణ దృష్టికి తీసుకు రాగ, గజలా పురం ఎక్స్ రోడ్డు, 8 వ వార్డు నందు బోరు మోటర్ ను ప్రారంభించి నీటి సమస్య రాకుండా చూసినట్లు తెలిపారు. కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పొలగాని సైదులు,నాయకులు గొట్టి ముక్కల నాగ చారి, వార్డు సభ్యులు సింగం కార్తిక్,భారీ కొండయ్య, వెంకన్న, తదితరులున్నారు.

## పిఆర్టీయూ క్యాలండర్ ఆవిష్కరణ



**మాడుగులపల్లి, జనవరి 05ప్రభాతవార్త**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాడుగులపల్లి యందు,సోమవారం మండల విద్యాధికారి సీ ఎచ్ వెంకటమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంశీదర్ ల చేతుల మీదుగా పిఆర్టీయూ (టీ ఎస్ ) ప్రోగ్రెస్సివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్, క్యాలండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమం లో పిఆర్టీ యూ మండల బాద్యులు మద్దిరాల నిరంజన్ రెడ్డి, కన్నెకల్ ఎఫ్ ఏ సీ ప్రధానోపాధ్యాయులు కార్లోస్ , మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ రావుఫ్, ఉపాధ్యాని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక బస్సులు నడపాలని వినతి

**మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త**



ఈ నెల 6న ఖమ్మంలో టెట్ పరీక్ష దృష్ట్యా ఆర్టీ సి అధికారులు ప్రత్యేక బస్సు లు నడపాలని అభ్యర్థులు సోమవారం ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ భారతికి వినతి పత్రం సమర్పించారు. ప్రత్యేక ఉపాధ్యాయులు సహా 3 వందల మందికి ఖమ్మంలో పరీక్ష సెంటర్లు నమోదు అయ్యాయని, అభ్యర్థుల సౌకర్యంమిర్యాలగూడ నుంచి ఖమ్మం కు ప్రత్యేక బస్సు లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమం అభ్యర్థులు, అనూష, చిట్యాల సురేంద్ర , సంధ్య, క్రాంతి, సుమతి, సందీప్, చిట్యాల రమేష్, వేంకటేష్, తళ్లమళ్ల శేఖర్ తదితరులున్నారు.

# మీసాల కాశయ్య ఆశయ సాధన కోసం పనిచేయాలి

**పాలకవీడు,జనవరి,5, ప్రభాతవార్త**

పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మరియు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ కాశయ్య నిరంతరం పేద ప్రజల సమస్యలపై పోరాడేవారని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినారని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పారేపల్లి శేఖర్ రావు ఎంపీపీ గా ఉన్న సందర్భంలో మీసాల కాశయ్య సర్పంచిగా పనిచేశాడని ఆ కాలంలో గ్రామంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు అంతేకాకుండా పదవి ఉన్నా లేకున్నా ఎర్రజెండా నీడన పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించారని తెలిపారు అంతేకాకుండా దళిత బహుజన రైతు కూలీల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి మీసాల కాశయ్య అని ఆయన కొనియాడారు ఎర్రజెండా ద్వారానే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మిన గొప్ప వ్యక్తి అని ఆయన ఆశయ సాధన అంటే ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే ఆయనకిచ్చిన ఘనమైన నివాళి అని పేర్కొన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎర్ర జెండా పోరాట ఫలితంగా ఆనాడు యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చిందని నేడు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ మన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ



జిరాంజీ అనే పేరు మీద ఒక స్కీం లాగా తీసుకువచ్చే విధంగా పార్లమెంట్లో బిల్లును ఆమోదించిందని ఇది వ్యవసాయ కూలీలకు తీవ్రమైనటువంటి నష్టాన్ని చేకూరుస్తుందని వెంటనే ఆ బిల్లును రద్దుచేసి యధావిధిగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు నిరంతరం వ్యవసాయ కూలీలు రైతులు యువజనలు మహిళలు మీద వృత్తుల్లో పనిచేసే వారి సమస్యల కోసం వాటి పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ సిపిఎం మండల నాయకులు మాతంగి ఏసురత్నం నన్నెపంగా రమేష్ పరంగి కృష్ణ పాత కోటి వెంకటి మాతంగి జాన్ దేవరకొండ దేవేందర్ సామిల్ మరియు కాశయ్య భార్య బిక్షమమ్మ కుమారుడు చంటి మరియు కూతుర్లు అల్లుళ్లు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## వెనుజువేలా దేశంపై అమెరికా దాడులు అమానుషం

**హుజూర్ నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య**



**నేరేడుచర్ల జనవరి 5 ప్రభాతవార్త** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దురాహంకార తో, సాటి దేశమైన వెనుజువేలా దేశంపై అర్ధరాత్రి బాంబుల వర్షం కురిపిస్తూ దురాక్రమణ కు పాల్పడటం అమానుషమని ప్రతి ఒక్కరు ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య విచారం వ్యక్తం చేశారు ,సోమవారం నేరేడుచర్ల లో నిఉత్తమ్ పద్మావతి నగర్ లో వెనజివాల దేశంపై అమెరికా దురాక్రమణ దాడి పట్ల నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ వెనుజువేల దేశం తమ దేశంలోకి మత్తు పదార్థాలను రవాణా చేస్తుందని నెరం మోపి, ఆ దేశం పై దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా పట్టుకొని యుద్ధనౌకలో న్యూయార్క్ పట్టణానికి తరలించడం హేయమైన చర్య అని అన్నారు, వెనిజులా దేశంలో ఉన్న సహజ ఖనిజ సంపదలైన బంగారం చమురు నిల్వలను దోచుకొనుటకు ట్రంపు పన్నిన పెద్ద కుట్ర ఇది అని ఆయన ఆరోపించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలోని ఖనిజా సహజ సంపదలను, మానవ వనరులను దోచుకొనుడలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ది అందవేసిన చెయ్యి అని ఆయన అన్నారు. ఇలాంటి దురాక్రమణ దాడులను, యుద్ధాలను ప్రపంచ ప్రజలు ఖండించాలని కోరారు,ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ పీవైఎల్ జిల్లా కార్యదర్శి వాస కరుణాకర్, డివిజన్ కమిటీ సభ్యులు అంబటి బిక్షం, లెనిన్, వెంకటేశ్వర్లు బెల్లంకొండ రాములు పిన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి, మల్లబోయిన నీలమ్మ, నీలం పుల్లమ్మ రూపాని చెన్నమ్మ పయ్యావు సావిత్రమ్మతదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాపై అఖిలపక్ష సమావేశం

**నేరేడుచర్ల జనవరి 5 ప్రభాత వార్త**



మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రదర్శించిన ముసాయిదా ఓటర్ల జాబితా పై సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అధ్యక్షతన అ ఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా తెలపాలని కోరారు, మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు, సలహాలు సూచనలు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులుముసాయిదా ఓటర్ల జాబితా పై మార్పులు, చేర్పులు వార్డు బదిలీలు తదితర అభ్యంతరాలు సూచనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని సూచించారు. అభ్యంతరాలను స్వీకరించారు ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్), ఇండియన్ నేషనల్ నేషనల్ కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, తెలుగుదేశం పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా, జనసేన పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఎమ్ ఎల్ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**గరిడేపల్లి,జనవరి 05, ప్రభాతవార్త :**



విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని అక్షర దీపం ఫౌండేషన్ ప్రతినిధులు అన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ ఫౌండేషన్ అండగా ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల ను నిర్వహిస్తామని తెలిపారు. సోమవారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అక్షర దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముప్పాల సువర్ణ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. చదువులకు పేదరికం అడ్డుకాకూడదని విద్యార్థులను ఎంతో ప్రోత్సహిస్తూ చేయూతనందిస్తున్న దాతలను అభినందించారు. కార్యక్రమంలో అక్షర దీపం ఫౌండేషన్ ప్రతినిధులు,ఉపాధ్యా యుని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## శ్రీస్వయంభూశివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

**మేళ్ళచెరువు జనవరి 05 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూశంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సంధర్భముగాశ్రీస్వయంభూశివలింగమునకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, అన్నాభిషేకములు, బిల్వఅర్చనలు, పంచామృత అభిషేక ములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాదవితరణ, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, చైర్మ శాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, సాయిమహేశ్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామివారికి తులసీ అర్చనలు

**మేళ్ళచెరువు జనవరి 05 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగరా కాలనీలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ 21వ రోజు కార్యక్రమాలలో భాగంగా శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారికి తులసీ అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 21వ పాశుర గానం, పఠనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరగిరినాథుని రాఘవా చార్యులు, నరసింహా చార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలోని తప్పులను సవరించాలని వినతి

**నేరేడుచర్ల జనవరి 5 ప్రభాతవార్త** నేరడుచర్ల మున్సిపాలిటీలోని ఓటర్ జాబితాలో గల తప్పులను సవరించాలని పట్టణ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు, 15 వార్డులలోని జాబితాలో తప్పులను సవరించాలని,1,2 వార్డులలో నివాసం ఉండకుండా నమోదైన ఓటర్ల సంఖ్య వారు నివసించే ప్రాంతాన్ని గుర్తించి ఫిర్యాదులో పేర్కొన్నామని వారిని తొలగించాలని వినతి పత్రంలో కోరారు, వినతి పత్రం ఇచ్చిన వారిలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిత్తలూరు పెద్ద సైదులు, మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బి ఆర్ఎస్ నాయకుడు వింజమూరు రాజేష్ లో ఉన్నారు



# ముసాయిదా ఓటర్ లిస్ట్ లో తీవ్ర లోపాలు ఉన్నాయని ధర్నా



**ఆలేరు, జనవరి 5, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ మున్సిపల్ పరిధిలో విడుదల చేసిన ముసాయిదా ఓటర్ లిస్ట్ ఎలక్షన్ గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా, తప్పులతడకగా ఉందని ఆరోపిస్తూ అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. మున్సిపల్ లెక్కల ప్రకారం పట్టణంలో మొత్తం 13,670 ఓట్లు ఉండగా, రెండో వార్డులో 970, 11వ వార్డులో 1,235 ఓట్లు నమోదై ఉండటం, 12వ వార్డు సహా పలు వార్డుల్లో ఓటర్ లిస్ట్ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉండటంపై నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఒకే కుటుంబానికి చెందిన భర్త ఒక వార్డులో, భార్య మరో వార్డులో, పిల్లలు మరో వార్డులో నమోదవడం ద్వారా మూడు, నాలుగు వార్డుల్లో ఒకే కుటుంబం ఓట్లు కనిపించడం తీవ్ర అవకతవకగా ఉన్నాయి అని పేర్కొన్నారు. గతంలో కొలనుపాక రోడ్డు ఫస్ట్ వార్డు, రంగనాయక గుడి వెనుక నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు ఉన్న ప్రాంతం 12వ వార్డుగా ఉండగా, ప్రస్తుతం అదే ఓట్లు మార్పు లేకుండా 10వ వార్డుగా చూపించారని, గతంలో 9వ వార్డుగా ఉన్నది ఇప్పుడు 12వ వార్డుగా మార్చారని తెలిపారు. ఈ విధంగా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ లిస్ట్ తయారు చేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తప్పులతడకగా ఉన్న ఓటర్ లిస్ట్‌ను తక్షణమే సవరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు తునికి దశరథ్, సీపీఎం పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ. ఎగ్బాల్, సీపీఐ పట్టణ కార్యదర్శి గొట్టిపాముల రాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు భోగ సంతోష్, బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ బేతి రాములు, టీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి కుండే సంపత్ కుమార్, మొరిగాడి రమేష్, మల్‌రెడ్డి సాంబిరెడ్డి, కంతుల శంకర్, మైదం భాస్కర్, పేరపు ఆనంద్, ఎలుగల వెంకటేష్, పాసికంటి సంపత్, చెన్న రాజేష్, బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.




## శతజయంతి ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలి

**తుర్కపల్లి, జనవరి 5 ప్రభాత వార్త**



ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శత జయంతి ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కౌన్సిల్ సమావేశాన్ని నాగపూర్ నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో నిజాం రాచరిక వ్యవస్థ అంతం కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి తెలంగాణకు విముక్తి కలిగించి 4500 మంది కమ్యూనిస్టుల రక్త తర్పణంతో పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలను అన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ, వల్లపు భగవంతు, కాశ బోయిన పెద్దలు, దాసరి బాలయ్య, కసర బోయిన పోచయ్య, కసిర బోయిన బక్కయ్య, ఆకుల బాలకృష్ణ పాల్గొన్నారు

## ఉచిత నట్టల నివారణ మందుల ను సద్వినియోగం చేసుకోవాలి.



**. ఆలేరు, జనవరి 5,ప్రభాతవార్త :**

గొర్ల కాపరులు గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు గొర్రెల కాపరి సంఘం అధ్యక్షులు జెల్లీ నర్సింహులు అన్నారు. సోమవారం ఆలేరు మున్సిపల్ కేంద్రం లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయించడం ద్వారా జీవాల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. దీనివల్ల గొర్రెలు ఆరోగ్యవంతంగా ఉండటంతో పాటు వాటి పెరుగుదల మెరుగుపడుతుందని అన్నారు. సంవత్సరానికి కనీసం మూడుసార్లు నట్టల నివారణ మందులు ఇవ్వడం ద్వారా జీవాలు బలంగా తయారవుతాయని, తద్వారా గొర్రెల పెంపకదారులకు ఆర్థికంగా మంచి లాభాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల పశువైద్యాధికారి డాక్టర్ చైతన్య, గొర్రెల పెంపకదారులు కావాటి బక్కయ్య, జల్లి పర్వతాలు, జూకంటి శ్రీశైలం, ఎగిరి వెంకటేష్, బండ శీను, రాగుల శంకర్, ఎ. రమేష్, పశు వైద్యులు స్వామి, రమ తదితరులు పాల్గొన్నారు.

## అండర్19 హాకీ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తృతీయ స్థానం



**ఆలేరు, జనవరి 5,ప్రభాతవార్త:**

సరూర్‌నగర్‌లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) అండర్-19 హాకీ రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించడం హర్షణీయమని జిల్లా క్రీడల అధికారి ధనుంజయ తెలిపారు. ఈ సందర్భంగా కేలో ఇండియా హాకీ అకాడమీ, ఆలేరు నుంచి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు వి. మణికుమార్, కె. స్వారీ కుమార్, పార్థసారథి, కార్తికేయ, వై. తనీష్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన కోచ్ రావుల మురళి ని ప్రత్యేకంగా ప్రశంసించారు. కేలో ఇండియా హాకీ అకాడమీ ఆలేరు పట్టణంలో ఉండటం అక్కడి క్రీడాకారులకు అదృష్టమని పేర్కొన్న ఆయన, కోచ్ రావుల మురళి భవిష్యత్తులో మరింత మంది యువ క్రీడాకారులకు నాణ్యమైన హాకీ శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. క్రీడాకారులు ఇలాంటి విజయాలను కొనసాగిస్తూ ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఫామ్ ఆయిల్ తోటలకు రైతులకు సబ్సిడీ

**తుర్కపల్లి, జనవరి 5 ప్రభాతవార్త**



ఫామ్ ఆయిల్ తోటలకు ప్రభుత్వం రైతులకు సబ్సిడీ అందజేస్తున్నట్లు ఆర్టికల్చర్ అధికారి మోనిక తెలిపారు. సోమవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో సర్పంచ్ దొనికెన రేణుక వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కొత్తగా తోటలు వేసుకునే రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా తోట వేసుకునే రైతులకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను, సబ్సిడీలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకల శ్రీనివాస్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, వార్డు సభ్యులు స్వప్న సంపత్ యాదవ్, నాంసాని నరేష్ యాదవ్, వంగ కరుణాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ నారాయణ రెడ్డి, కలకొండ నవీన్, పోలమైన చంద్రపాల్, రైతులు బోయిని కనకయ్య, వెంకటేష్, తుటి కిష్టయ్య ,బూసి మల్లయ్య, బాల నరసయ్య పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల బహుకరణ



**తుర్కపల్లి, జనవరి 5 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న అనూష తండ్రి కొమరయ్య వ్యాయామ ఉపాధ్యాయులు జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు 20 జతల క్రీడా దుష్టులను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల పైన ఉన్న ఆసక్తితో వారి తండ్రి పేరు మీద నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించిన అనూష అను అభినందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ఈ విషయంలో చొరవ తీసుకున్న పిడి.ఎం చంద్రమోళి అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ చారి, బిక్షమయ్య, విశ్వేశ్వర రావు ,జ్యోతి, మాధురి ,సుజాత, హరిత, అంబాజీ, విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రామ పరిశుభ్రత లో అందరూ భాగస్వాములు కావాలి



**రాజాపేట, జనవరి 5, ప్రభాతవా**

గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వామ్యం కావాలని కురారం గ్రామ సర్పంచి బొడ్డు భాస్కర్ కోరారు. సోమవారం గ్రామంలోని పలు వీధుల ను ఉపసర్పంచి కొండల్ రెడ్డి పాలకవర్గం, గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా మాట్లాడారు. వీధులను శుభ్రం చేసి చెత్తను తొలగించారు పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు భాస్కర్, ఉప సర్పంచ్ రావి కొండల్ రెడ్డి కారోబార్ ఊట్కూరి రవీందర్,, వార్డు నెంబర్లు, ఎర్రగుంట ప్రభాకర్, మేడి స్వరూప, వడ్లూరి కవిత, ఎండి యూసుఫ్, మానస కృష్ణ, అంగన్వాడి టీచర్ రోడ్డస్వప్న, ఆశ వర్కర్ ఎర్రగుంట స్వరూప, మహిళా సంఘం అధ్యక్షురాలు, వల్లూరి దీవెన, ఫీల్డ్ అసిస్టెంట్, జంగిటి మధులత, గ్రామస్తులు, గంపల ఆంజనేయులు, పాండవుల నరేందర్, పాండవుల బసవరాజ్, వల్లూరి సంజీవ, గ్రామపంచాయతీ సిబ్బంది ఎర్రగుంట రాజు చంద్రయ్య పాల్గొన్నారు. సర్పంచి పాలకవర్గం చేపట్టిన కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు దుస్తుల పంపిణీ



**తుర్కపల్లి ,జనవరి 5 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సోమల వెంకటేశం ప్రారంభించారు .ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు లేవని అంగన్వాడీ టీచర్ పుట్ట సునీత సర్పంచులు కోరగా ఆయన స్పందించి అంగన్వాడీ కేంద్రంలో మౌలిక సదుపాయాల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్, ఉప సర్పంచ్లను సన్మానించారు. అనంతరం విద్యార్థి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శైలజ ,వార్డు సభ్యులు కర్ణాకర్ ,నజీర్, విజయ ,రాజు, అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి ,ఆశా వర్కర్ వరమ్మ ,వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు

## వెలిశాలలో సర్పంచ్ సిబ్బంది పరిచయ కార్యక్రమం

తిరుమలగిరి జనవరి 5 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామపంచాయతీలో సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ అధ్యక్షతన గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థాయిలో పనిచేసే అన్ని శాఖల అధికారులు పాల్గొని వారి వారి శాఖల గురించి పూర్తి సమాచారాన్ని తెలియజేశారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆమె అన్నారు గ్రామంలో తాగునీటి సమస్య డ్రైను ఏదన్నా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆమె



సూచించారు గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## బేటీ బచావో-బేటీ పడావోపై అవగాహన కార్యక్రమం

జాజిరెడ్డిగూడెం, జనవరి 05 (ప్రభాతవార్త):

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖకు చెందిన జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో-బేటీ పడావో' కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ, సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షను తొలగించి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఆడపిల్లలను రక్షించుకోవడం, చదివించడం ప్రతి ఒక్కరి బాధ్యతని



పిలుపునిచ్చారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యే బాలికలను ఉన్నత శిఖరాలకు చేర్చే ఏకైక మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టులు వినోద్, భవ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితునికి హార్దిక సాయం

తిరుమలగిరి జనవరి 5 ప్రభాతవార్త.



చిన్ననాటి స్నేహితుడు పెరుమాండ్ల రాజు 2వ తారీకు శుక్రవారం రోజు చనిపోవడం జరిగింది. టెన్త్ క్లాసు 20092010 బ్యాచ్ బాల్యమిత్రుల ఆధ్వర్యంలో వారి యొక్క తల్లిదండ్రులకు 21000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రుల గౌరవ అధ్యక్షులు దయా యాదవ్ అధ్యక్షులు పాక అవిలయ్య మాజీ అధ్యక్షులు వల్లపు శోభన్ బాబు, సభ్యులు బాకీ ప్రశాంత్, నసుబాల బలరాం, బోయినీ శ్రీను, ఎర్ర శేఖర్, పెరుమాండ్ల యాకూబ్, కారుపోతుల రమేష్, పెరుమాండ్ల రాజు, దోమల గోపాలకృష్ణ, పెరుమాండ్ల చింటూ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనాయక్ తండా పాలకవర్గాన్ని సన్మానించిన ఉపాధ్యాయ బృందం

జాజిరెడ్డిగూడెం, జనవరి 05 (ప్రభాత వార్త):

సూర్యనాయక్ తండా గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లునావత్ కృష్ణ నాయక్, ఉపసర్పంచ్ దేగవత్ లక్ష్మీ బాలాజీ నాయక్‌లతో పాటు పాలకవర్గ సభ్యులను గ్రామ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరంకొండ రమేష్, బయ్య లింగయ్య యాదవ్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై పాలకవర్గంతో చర్చించి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శివరంజని, విజయతో పాటు వార్డు



సభ్యులు భూక్య నరసింహ, లునావత్ బిక్కు, లునావత్ బుజ్జి భద్ర నాయక్, లునావత్ వీరన్న నాయక్, పాతులోతు వెంకటేష్ నాయక్, బానోత్ శిరీష రాజేష్ నాయక్, దేగవత్ బుజ్జి స్వామి నాయక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం పరిశీలన



తిరుమలగిరి జనవరి 5 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మోడల్ స్కూల్ అనంతారం లో ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం సోమవారం నాడు విజిట్ చేశారు. అందులో భాగంగా ప్యానెల్ హెడ్ గా కర్వీరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ వివిధ సబ్జెక్ట్ లకు సం బంధించిన టీచర్స్ పరిశీలించారు వివిధ రకాల సబ్జెక్టులో .వివిధ రకాల పద్ధతిలో పర్యవేక్షణ చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులను అభినందనలు తెలియజేస్తూ, పాఠశాల చాలా రకాల అభివృద్ధి చెందుతున్నట్లు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ మరియు సాయి ఈశ్వరి కర్వీరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రబాబు వసూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సైదులు ఇమాంపేట్ ప్రిన్సిపాల్ వీరబాబు మట్టపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, రవి కుమార్ ఇంగ్లీష్ లెక్చరర్, పీర్ సాహెబ్ హిందీ లెక్చరర్ సతీష్ మ్యాథమెటిక్స్ లెక్చరర్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

సూర్యాపేట, జనవరి 05 (ప్రభాతవార్త):

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలనుస్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 26 దరఖాస్తులు, జిల్లా పంచాయతీ అధికారి 8, డి డబ్ల్యు ఓ 5, డి ఆర్ డి ఏ 3 మిగిలిన 36 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 78 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్



ఈ సందర్భంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి ఆర్డీఓ వేణు మాదవ్, ఇంచార్జ్ డిఆర్డిఏ పిడి శిరీష, మహిళా సంక్షేమ అధికారి కే. నర్సింహారావు, హౌజింగ్ పిడి సిద్ధార్థ, జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్, సిపిఓ కిషన్ నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

## స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం

సూర్యాపేట టౌన్, జనవరి 05, (ప్రభాతవార్త):

ప్రమాదాల నుండి ప్రాణాలను రక్షించుకోవడానికి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ఎంతో ఉపయోగపడుతుందని స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ జోనల్ హెడ్ మణికంఠ, ప్రముఖ గాయకుడు, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, నల్లగొండ డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి లు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆఫీసును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడే పాలసీ ఇది ఒకటే అని అన్నారు. జీవితంలో ఎలాంటి సంఘటనలు జరిగిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ భద్రత తీసుకుంటుందని తెలిపారు. హాస్పటల్లో అయ్యే ఖర్చులు 20 నుండి 30 లక్షల వరకు ఈ ఇన్సూరెన్స్ భరిస్తుందని తెలిపారు. ఈ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ 2006లో 22 కోట్లతో ప్రారంభించి 2025 నాటికి 16 వేల కోట్ల వరకు ఇన్సూరెన్స్ జరిగిందని తెలిపారు. 2026 సంవత్సరం ముగిసే లోపు 20వేల కోట్లకు పైగా వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జీఎస్టీ తీసివేయడం జరిగిందని అన్నారు. ఒక మనిషికి ఏదైనా జరిగి ఒకసారి హాస్పిటల్ కి వెళితే లక్షల్లో ఖర్చు అవుతుందని, ఆ భారాన్ని మొత్తం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ భరిస్తుందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 850 ఆఫీసులో ఉన్నాయని 15 కోట్ల మంది మీ పాలసీని తీసుకున్నారని అన్నారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆఫీసును సూర్యాపేట లో ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టాటా లైఫ్ మేనేజర్ వెంకట్ రెడ్డి, నలగొండ బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్, రామారావు, సూర్యాపేట స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజర్ బచ్చలకూరి విక్రమ్, పాస్టర్ దుర్గం ప్రభాకర్, దోరేపల్లి ప్రభాకర్, ఎస్ఎంలు, ఏడిఎం లు తదితరులు పాల్గొన్నారు.



## శెట్టిపాలెం నూతన సర్పంచ్ కు సన్మానం చేసిన అవిశ్రాంత తహసీల్దార్

వేములపల్లి, జనవరి 5 ప్రభాతవార్త

స్థానిక ఎన్నికలలో శెట్టిపాలెం గ్రామంలో గెలుపొందినటువంటి పెదపంగ సైదులును సోమవారం రోజున వేములపల్లి మండల తహసీల్దార్ గ గతంలో పనిచేసినటువంటి దైద నాగయ్య గ్రామ సచివాలయంలో సర్పంచ్ ని మార్యదపూర్వకంగా కలిసి పూల మాల శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది.



## నూతన రేషన్ షాప్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ వినతి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి ప్రభాతవార్త:**

మనపురం మండలంలోని జనగాం గ్రామపంచాయతీ పరిధిలో గల ఆరెగూడెంలో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ లోడే రఘు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ హనుమంతరావుకు విన్నవించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం రేషన్ బియ్యం కోసం జనగాం కు వచ్చి బియ్యం



తీసుకుంటున్నారని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, గ్రామ ప్రజలకు మెరుగైన వసతి కోసం ఆరెగూడెంలో నూతన షాపును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం, జనవరి ప్రభాతవార్త:**

ప్రజల ఆరోగ్యమే లక్ష యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ అన్నారు. మండలంలోని లచ్చమ్మ గూడెం గ్రామానికి చెందిన దండు పుల్లారెడ్డి అనారోగ్యానికి గురికాగా వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రులు సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.60000 చెక్కును సోమవారం సర్పంచ్ తోటకూరి శంకర్ తో కలిసి ఐలయ్య యాదవ్ పుల్లారెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావుల ప్రశాంత్, వార్డు సభ్యులు గొలుగుబెల్లి సుధాకర్ రెడ్డి, బొడ్డు అలివేలు, మల్లేష్ నాయకులు జక్కల విక్రం, నల్లవెల్లి



ముత్యాలు, వరికుప్పల ఎద్దయ్యా, మారగోని నాగరాజు, పాశం శంకర్ రెడ్డి, నన్నూరు జగన్ రెడ్డి, చిలువేరి శివ, లక్ష్మయ్య, అంజయ్య, జంగయ్య, రాములు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు,సూచనలు తెలపండి

**చౌటుప్పల్ జనవరి 5 ప్రభాతవాచౌటుప్పల్**

పురపాలక సంఘం నూతన ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు, సూచనలు తమ దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2026 మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పురపాలక సంఘం పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితా పై అఖిల రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో దొర్లిన తప్పులు, చనిపోయిన వారి పేర్లు పరిశీలించి, రెండేసి సార్లు నమోదు అయిన వారి పేర్లు, పోలింగ్ స్టేషన్ల మార్పులు తదితర అంశాలపై అభ్యంతరాలు, సూచనలు తమకు తెలిపర్చాలని ప్రతినిధులను కోరారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి



నిబంధన ప్రకారం తుది ఓటర్ల జాబితాను రూపొందించి ఈ నెల 10వ తేదీన విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అని రాజకీయ పార్టీల ప్రతినిధులు చింతల దామోదర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కడారి కల్పన, పోలోజు శ్రీధర్ బాబు, సర్వే నరసింహ, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, సత్యం, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఓ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి , హనుమాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్ధారణ ఉచిత వైద్య పరీక్షలు

**త్రిపురారం, జనవరి 5. ప్రభాతవార్త:.**

క్షయ రహి త సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరూ క్షయరోగ పై అవగాహన కలిగి ఉండి దాని నిర్మూలనకు కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ మాలోత్ సంజయ్ అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ దాతృత్వంతో అందజేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్రే ద్వారా నిర్వహించిన క్షయ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో ప్రజల ఆరోగ్య సమస్యల నిర్ధారణ లో భాగంగా 112 మందికి ఛాతి ఎక్స్ రేలు నిర్వహించగా అందులో 15 మందికి క్షయ వ్యాధి సోకినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. వారికి ప్రభుత్వం నిర్దేశిత కోర్సు ద్వారా వ్యాధిని నయం చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకయ్య, నోడల్ పర్సన్ పుట్ట గోపాల్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ, పి పి ఎం శ్రీనివాస్, ఎస్ టి ఎస్ నాగిరెడ్డి, వెంకన్న, టెక్నీషియన్స్ లెనిన్, నళి నీకాంత్ తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేయండి

**త్రిపురారం, జనవరి 5. ప్రభాతవార్త.**

ఉపాధ్యాయులు తమ హక్కుల సాధన కొరకు పనిచేయడంతో పాటు ప్రభుత్వ విద్యను పేద విద్యార్థులకు చేరువ చేసే దిశలో ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేయాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. సోమవారం స్థానికంగా పి ఆర్ టి యు టి ఎస్ 2026 కాలమానిని తహశీల్దార్ గాజుల ప్రమీల తో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం అందిస్తున్న పలు సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్ష,కార్యదర్శులు పులిపాటి సత్యనారాయణ, కే రామ నర్సయ్య, నాయకులు పులిజాల విష్ణు కుమార్ తదితరులున్నారు.

## గార్లపాటి గోవర్ధన్ కు సన్మానం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 5:**



శ్రీ శ్రీ శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం కొత్తపల్లి గ్రామం వాస్తవ్యులు గార్లపాటి గోవర్ధన్ కొత్తపల్లి గ్రామ ద్వితీయ పౌరుడిగా ఎన్నికైన సందర్భంగా స్థానిక అహల్యా శివాలయంలో స్వామివారికి అభిషేకము అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటి నిర్వాహకులు గార్లపాటి గోవర్ధన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, ఉపాధ్యక్షులు బందిలి పెద్ద సైదులు, యాద సతీషు గుప్త, కోట నాగిరెడ్డి, గయకవాడ శ్రీమన్నారాయణ, గార్లపాటి మహేష్, బొడ్డుపల్లి రమేష్, మాలెం సురేందర్, సైదులు, కార్యవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన నకిలీ వస్తువులు

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాత వార్త**

:సంతూర్ సోప్ అయినా పారాషూట్ ఆయిల్, జండుబాం మైసూర్ శాండిల్ వంటి బ్రాండెడ్ వస్తువులు ఏదైనా పైన కవరు మాత్రమే ఒరిజినల్ కానీ లోన వస్తువు మొత్తం నకిలీవే. గత సంవత్సర కాలంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సత్యా నంద్ నకిలీ వస్తువులను బ్రాండెడ్ వస్తువుల పేరుతో తక్కువ ధరకు ఆశ చూపి హుజూర్నగర్ చిరు వ్యాపారులకు అంటగడు తు లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు. హుజూర్ నగర్ వర్తక వ్యాపారస్తులు సోమవారం రాత్రి చాకచక్యంగా నకిలీ వస్తువుల వ్యాపారి సత్యానంద్ ను పట్టుకొని హుజూర్ నగర్ పోలీసుల కు అప్పగించారు. వివరాలకు వెళ్తే మిర్యాలగూడ పట్టణంలో గణేష్ నగర్ కు చెందిన సత్యానంద్ గతంలో కిరాణా వ్యాపారం చేస్తూ నష్టపోవడంతో అధిక లాభాలు సాధించడమే ధ్యేయంగా నకిలీ వస్తువులను బ్రాండెడ్ కంపెనీ కవర్లతో ప్యాకింగ్ చేసి మినీ టాటా ఏసీ టి ఎస్ 05 ఎఫ్1038 ఫోర్ వీలర్ వెహికల్ లో అమ్మకాలు చేస్తూ లక్షలు గడిస్తున్నాడు గతంలోనే సత్యానంద్ నకిలీ వస్తువులు అమ్ముతూ దొరికిదొరికి హాలియా పోలీసులు స్టేషన్ లో కేసు నమోదు చేయబడింది. అయినా తన పద్ధతి మార్చుకోకుండా చిన్న వ్యాపారస్తులను టార్గెట్ చేస్తూ బ్రాండెడ్ వస్తువుల ముసుగులో నకిలీ వస్తువులను అమ్ముతూ పబ్బం గడుపుతున్నాడు ఇప్పటివరకు నకిలీ వస్తువులను ఎంత మంది వ్యాపారులకు అంటగట్టాడో, పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుంటే దీని వెనక ఉన్న పెద్దలు ఎవరైనా ఉంటే వారు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## చౌటుప్పల్ వార్త



## రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి



**తుంగతుర్తి . జనవరి 5. ప్రభాతవార్త:**

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా తుంగతుర్తి బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది ఆధ్వర్యంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జడ్జి ఎండి.గౌస్ పాషా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి వాహనదారుడు బాధ్యత అని అన్నారు. ప్రమాదాలు జరుగుతే కుటుంబాలు మొత్తం వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వాహన దారుడు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్సు, వెహికల్ లైసెన్సు, ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లను తప్పనిసరి కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్,శ్రీనివాస్, న్యాయవాదులు కారింగుల వెంకటేశ్వర్లు, వజీర్ ,రణధీర్, కుమారస్వామి, చంద్రమౌళి ,రాజారాం ,మలపాక రవి, బానోత్ సతీష్, వాహనదారులు కటకం సూరయ్య , జలంధర్, పోలీసులు ,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి నెట్‌బాల్ అండర్-17 పోటీలకు టైమ్ స్కూల్ విద్యార్థి ఎంపిక

**హాలియా, ప్రభాత వార్త, జనవరి 5:**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి నెట్‌బాల్ అండర్-17 పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని టైమ్ స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి జటావత్ దత్తు ఎంపికయ్యాడు. జిల్లా, రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలలో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించిన జటావత్ దత్తు , తన క్రమశిక్షణ, అంకితభావం మరియు కఠిన సాధనతో ఎంపిక కమిటీని ఆకట్టుకొని తెలంగాణ రాష్ట్రం తరఫున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నాడు. ఈ జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలు ఈనెల8, 9, 10, 11 మరియు 12 తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రంలోని బర్మర్ పట్టణంలో ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా టైమ్ స్కూల్ డైరెక్టర్లు మందా నరేందర్ రెడ్డి, కత్తి కోటి రెడ్డి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

## మేడారం సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

**నేరేడుచర్లజనవరి 5 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలం మేడారం గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పారేపల్లి సత్యనారాయణను, ఉప సర్పంచ్ పెద్ది సైదులును మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పూలమాలలతో శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పారేపల్లి సత్య నారాయణ మాట్లాడుతూ పాఠశాలలో మోలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏపిపిసీ చైర్మన్ రమాదేవి, రామకృష్ణ, ఉపాధ్యా యులు నారాయణమ్మ, సత్యనారాయణ, కవిత, శ్రీనివాస్, గుర్వయ్య, శ్రీనివాస రావు, రాజశేఖర్, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ మున్సిపాలిటీకి త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎస్.ఐ బండి మోహ న్ బాబు మున్సిపల్ సిబ్బంది తో పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పురపాలక సంఘ పరిధిలో గల 28 వార్డుల లోని పోలింగ్ కేంద్రాలు, అందు లో గల వసతులను పరిశీలించా మన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెడతా మన్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం గా జరిగేందుకు అన్నీ రాజకీయ పార్టీలు, పట్టణ ప్రజలు సహక రించాలని కోరారు

## అధికారులను సన్మానించిన గానుగబండ సర్పంచ్

**గరిడేపల్లి,జనవరి 05, ప్రభాతవార్త :**



మండలం గానుగబండ గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య, ఉపసర్పంచ్ నాగుల మీరా లు మండలంలోని వివిధ శాఖల అధికారులను సోమవారం శాలువతో సన్మానించారు. తహసిల్దార్ స్రవంతి,ఎంపీడీవో సరోజన,ఎస్సై నరేష్, వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్ తో పాటు పలువురు అధికారులను సంబంధిత కార్యాలయాల్లో మర్యాదపూర్వకం గా కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గానుగ బండ గ్రామస్తులు పోకల వెంకటేశ్వర్లు,కడియాల అప్పయ్య, గోధుమల ఈశ్వర చారి, కేసర చిన్న వెంకయ్య,మెండే కొల్లయ్య,ఈద వీరబాబు, జానపాటి సైదులు,ముల్ల కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హక్కును హరించే జీ రాం జీ చట్టాన్ని రద్దు చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాత వార్త :**

గ్రామీణ వ్యవసాయ కూలీల ఉపాధిని హరించే జీ రాం జీ చట్టాన్ని రద్దు చేసి, 2005 నాటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీ ణ ఉపాధి హామీ చట్టాన్ని కొన సాగించాలని తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదు లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని అమరవీరుల స్మారక భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యం లో జీ రాం జీ చట్టాన్ని రద్దుచేసి, మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసా గించాలని రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించారు. ఈ సమా వేశం లో పాల్గొని అయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టా న్ని రద్దుచేసి జీ రాం జీ చట్టాన్ని తేవడం గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మికు లకు, కూలీలకు ఉపాధికి దూరం చేసే ద్రోహమైన చర్య అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎవరో దయ దక్షిణాల మీద రాలేదని అది కార్మిక కర్షక ప్రజా పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్ట బద్ధ ఉపాధి హక్కు అన్నారు. పని అడిగితే పని ఇవ్వా ల్సిందే అనే బాధ్యతను ప్రభుత్వం పై మోపిన చట్టమని అలాంటి గ్రామీణ పేదరికాన్ని తొలగించే చట్టాన్ని మోడీ ప్రభు త్వం రద్దు చేసిందని విమర్శించా రు. రెండు రోజుల లోనే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పని పొందే హక్కుగా ఉన్న చట్టాన్ని కార్పోరేట్ శక్తుల కోసం అస్తవ్యస్తంగా మార్చా రని పేదల ఉపాధిపై బీజేపీ ప్రభుత్వం బుల్డోజర్ మోడ ల్ ను అమలు చేసిందని విమర్శించారు. నాడు రైతాంగానికి వ్యతిరేకంగా మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ ఉద్యమం ఇచ్చిన స్ఫూర్తితో



2005 మహా త్మా గాంధీ జాతీయ ఉపాధి హా మీ చట్టాన్ని కొనసాగించ డానికి జీ రాంజీ చట్టాన్ని రద్దు కోసం రైతు లు, వ్యవసాయ కార్మికులు, ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీ లు, ప్రజాస్వామ్యవాద శక్తు లు, ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు పోసనబోయిన హుస్సే న్ అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి. బ్రహ్మం సిఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం. శ్రీను, వట్టెపు సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు పిన్నపురెడ్డి వెంకట రెడ్డి, నాయ కులు రేపాకుల మురళి,గుండు సైదయ్య, పాశం వెంకట్ నారా యణ, తంగేళ్ల గోపరాజు, తురక వీరయ్య ఇంటి తిరపయ్య, పంగ వెంకట్, గుగ్గిళ్ళ నరసింహారావు, కుక్కడపు వెంకన్న కనుకుంట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగుతో భూసారం పెరుగుతుంది

**నార్మ్ డైరెక్టర్ డా.గోపాల్ లాల్**



**గరిడేపల్లి,జనవరి 05, ప్రభాతవార్త :** సేంద్రియ ఎరువుల వినియోగంతోనే భూసారం పెరిగి,నాణ్యమైన పంటలు, స్థిరమైన దిగుబడులు సాధ్యమవు తాయని నార్మ్ డైరెక్టర్ డా. గోపాల్ లాల్ తెలిపారు.సోమవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కెవికెలో షెడ్యూల్డ్ కులాల రైతుల కోసం నిర్వహించిన ఐదు రోజుల సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దీర్ఘకాలంగా రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేలలో సేంద్రియ కర్బన్ తగ్గి జీవశక్తి దెబ్బ తింటోందని ఆయన అన్నారు.సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగు పడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. కార్య క్రమంలో ఎంపిక చేసిన రైతులకు ట్రైనింగ్ పెట్టు మాన్యువ ల్ కిట్, జీవన ఎరువులు, పప్పు, పిండి,బెల్లం,వేస్ట్ డీకంపోజర్, తదితర సేంద్రియ ఇన్ పుట్స్ పంపిణీ చేశారు.అనంతరం నార్మ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, ప్రోగ్రామ్ డైరెక్టర్ డా.యం. బాలకృష్ణన్ మాట్లాడుతూ,సేంద్రియ వ్యవసాయ విశిష్టత, దాని ద్వారా కలిగే ఆర్థిక లాభాలు,తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేయగల మార్గాలు, సేంద్రియ ఉత్పత్తుల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవ చ్చని రైతులకు వివరించారు. కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ డి.నరేష్ మాట్లాడుతూ,ప్రస్తుతం అధికంగా ఉపయోగిస్తున్న రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వల్ల నేల గుల్లబారిపోవడం, నీటి నిల్వ సామర్థం తగ్గిపోవడం,సూక్ష్మ జీవుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు.కాబట్టి రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలం బించి నేల ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని సూచించారు. కేవీకే గడ్డిపల్లిలో రైతుల కోసం నిర్వహిస్తు న్న వివిధ శిక్షణా కార్య క్రమాలు, విస్తరణ కార్యకలాపాలను వివరించారు. కార్య క్రమంలో నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ , ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.యం. బాలకృష్ణన్, కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్,సి.హెచ్.నరేష్,ఎ.కిరణ్, డి.ఆదర్శ్, డా.పి.అక్షిత్ సాయి,ఎన్.సుగంధితో పాటు 50 మంది రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**హుజూర్ నగర్ క్రైమ్, జనవరి 5, ప్రభాతవార్త:** రోడ్ల పై ప్రయాణం చేస్తున్న ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ కోరారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు స్థానిక కోర్టు నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు .అనంతరం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ మాట్లాడుతూ మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించి వాహనాల నడపడం చట్ట విరుద్ధ మన్నారు. రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన భద్రత సూచికలను తప్పనిసరిగా పాటించా లన్నారు. వాహనాలు నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ లో మాట్లాడటం నేరమన్నారు. రోడ్డు నియమాలను ఉల్లంఘించిన వారు మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం శిక్షకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, ఎంఎస్ రాఘవరావు, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, పసుపులేటి వీరు, సైదా హుస్సేన్, నారాయణరెడ్డి, నాగపాష, అడవి రాముడు, రామారావు, స్థానిక ఎస్ ఐ మోహన్ బాబు, కోర్టు సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాళను పాటించాలి

**మేళ్ళచెరువు జనవరి 05 ప్రభాతవార్త:**




స్థానిక మైహోం ఇండస్ట్రీయస్, మహాసిమెంట్ ప్రాంగణములో సోమవారం జరిగిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమాల సదస్సులో ప్లాంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతిఒక్కరు భద్రతా నియమాళను సూత్రాలను, జాగ్రత్తలను, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీట్బెల్ట్ పెట్టుకోవాలని, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని అతివేగం మంచిది కాదని అన్నారు. ప్రమాదాలు జరుగుకుండా తీసుకోవలసిన అనేక జాగ్రత్తల కరపత్రములను ప్రతిఒక్కరికి అందచేసారు. జాతీయభద్రతా జెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమాలలో పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు ఉద్యోగులు కార్మికులు కాలనీలో ఉన్న అన్నికుటుంబాల సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్రాంతి సెలవుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**.ఇండ్లకు తాళం వేసి ఎక్కువరోజులు వెళ్ళేవారు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచవద్దు.**

**.. దొంగతనాల నివారణకు పటిష్ట చర్యలు.**

**కె. నరసింహ , ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**సూర్యాపేట, జనవరి 05, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లావాసులు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సందర్భాలలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గాసూచించారు. జిల్లా వ్యాప్తంగా నిరంతరం 24 గంటలు పెట్రోలింగ్ చేయడం జరుగుతుంది, రద్దీ ప్రాంతాలు, నిర్మానుష్య ప్రాంతాలపై ఫోకస్ చేస్తున్నాము, లాగే ముఖ్యమైన ప్రభుత్వ, ప్రవేటు భవనాలు, ఆర్థిక కార్యాలయాలు వద్ద పోలీసు సిబ్బంది విడతల వారీగా సందర్శిస్తూ నిఘా ఉంచుతున్నారు అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ప్రజలకు క్రింది విస్తృత సూచనలు చేశారు:దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. ఇంటికి తాళం వేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు సరిగా మూసివేయాలి.. ఇంట్లో ఉన్న విలువైన నగలు, నగదు, ముఖ్యమైన పత్రాలను బ్యాంక్ లాకర్‌లో లేదా విశ్వసనీయ వ్యక్తుల వద్ద భద్రపరచాలి.. ఇంట్లో ఎవరూ లేరని తెలియకుండా ఉండేందుకు టైమర్ లైట్లు లేదా రాత్రివేళ లైట్లు వెలిగేలా ఏర్పాటు చేయాలి.. ఇంటి ముందు పత్రికలు, పార్సెల్స్, పాలు పేరుకుపోకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలి.. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.. సీసీటీవీ కెమెరాలు, అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేయడం ద్వారా భద్రత మరింత మెరుగుపడుతుంది. సోషల్ మీడియాలో "ఊరికి వెళ్లాం", "ఇంటి వద్ద లేను" వంటి సమాచారం పంచుకోవడం నివా రించాలి.. పొరుగ "వారితో సవ న్వయం కలిగి



పరస్పరంగా ఇళ్లపై నిఘా ఉంచుకునేలా సహకరించాలి. . ఇంటి తాళాల్ని తలుపుల దగ్గర, పూలకుండీలలో లేదా మ్యాట్స్ కింద దాచిపె ట్టకూడదు.. పనిమనుషులు, డ్రైవం "లు, అపరిచితుల వివ రాలను సరిగా పరిశీలించి మాత్రమే ఇంట్లోకి అను మతించాలి.. ఇంటి చుట్టూ ఉన్న పొదలు, చెట్లు కత్తిరించి స్పష్టమైన విజిబిలిటీ ఉండేలా చూడాలి.. మెయిన్ గేట్ లేదా ఇంటి ముందు సెన్సార్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా అనవసర ప్రవేశాలను అడ్డుకోవచ్చు.. ఇంట్లోకి వెళ్లే దారుల్లో వాహనాలు ఎక్కువ రోజులు నిలిపి ఉంచకుండా జాగ్రత్త పడాలి.. బంగారం కొనుగోలు లేదా పండుగ షాపింగ్ వివరాలను బహిరంగంగా చెప్పుకోవడం నివారించాలి.. ఇంట్లో పనిచేసే వారి వివరాలను పోలీస్ స్టేషన్‌లో వెరిఫికేషన్ చేయించుకోవాలి.. ప్రయాణానికి ముందు ఇంటి ఫోటోలు, విలువైన వస్తువుల వివరాలను భద్రంగా ఉంచుకోవడం మంచిది.. అపార్ట్మెంట్లు, కాలనీల్లో వాచ్‌మన్‌లను అప్రమత్తం చేసి గేట్లు సరిగా మూసేలా చూడాలి.. రాత్రివేళ అనవసరంగా బయటి లైట్లు ఆఫ్ చేయకుండా ఉంచడం మంచిది.. అద్దె ఇళ్ల యజమానులు ఖాళీగా ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి.. ఇంటి బయట గేటుకు ఎక్కువ రోజులు తాళం పెడితే ఇంట్లో ఎవరు లేరు అని దొంగలు పడే అవకాశం ఉన్నది.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు, నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712686057, స్పెషల్ బ్రాంచ్ కట్రోల్ నంబర్ 8712686026 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## నో హెల్మెట్.. నో పెట్రోల్



**మాడుగులపల్లి, జనవరి 05ప్రభాతవార్త**

జాతీయ రోడ్డు భద్రతా 2026 లో భాగంగా,మండలంలోని పెట్రోల్ బంకు యజమానులతో సమావేశమైన,ఎస్ ఐ క్రిష్ణయ్య మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ ధరించక పోవడం వలన వాహన దారులు ప్రమాదాల బారినపడి మరనిస్తున్నారని, ప్రతి ద్విచక్ర వాహన దారుడు తప్పక హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించని వారికి బంకులలో పెట్రోల్ పోయవద్దని,మాడుగులపల్లి, కుక్కడం, ఆగమోత్కూర్ బంకు యజమానులకు సూచించారు.కార్యక్రమంలో అయన వెంట పెట్రోల్ బంకుల యజమానులు,సిబ్బంది వాహన దారులు తదితరులున్నారు.

## వార్తా ప్రభావం

## నిబంధనలను విస్మరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవ్

**తప్పులు పునరావృతమైతే ఉపేక్షి ంచబోముపారదర్శకంగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలిమున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాల తయారీలో చోటుచేసుకుంటున్న లోపాలపై "గందరగోళంగా ఓటర్ల విభజన ,కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు వార్డుల్లో నమోదు" అనే శీర్షికతో వార్తలో సోమవారం ప్రచురితమైంది . ఈ కథనానికి స్పందించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు ఓటరు జాబితాల తయారీపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు వార్డుల్లో నమోదు కావడం, చిరునామా మార్పులు సరిగా ప్రతిబింబించకపోవడం, వంటి లోపాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరమని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా తప్పిదాలు ఎన్నికల న్యాయబద్ధతపై సందేహాలు కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో అన్ని మున్సిపాలిటీల కమిషనర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఓటరు జాబితాల తయారీ ప్రక్రియను పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా చేపట్టాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు




లేకుండా జాబితాలు సిద్ధం చేయాలని సూచించారు. నిబంధనలను విస్మరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని, ఇప్పటికే గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు.అలాగే, భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతమైతే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోమని కఠిన హెచ్చరిక చేశారు. బూత్ లెవల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలు కూడా తమ ఓటరు నమోదు వివరాలను పరిశీలించుకుని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ కోరారు. ఎన్నికలు స్వచ్ఛంగా, న్యాయంగా నిర్వహించేందుకు అధికారులు, ప్రజలు సమిష్టిగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**రహదారి భద్రత జీవితానికి రక్షణ.**

**ప్రమాదాల నివారణ లక్ష్యం.**

**తిరుమలగిరి జనవరి 5 ప్రభాతవార్త**



రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి అన్నా రు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు తిరుమలగిరి చౌరస్తాలో వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రతి ఏడాది నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెంట్ ధరించండి అలాగే వాహనాలలో ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఏఎస్ఐ నికోలస్, కానిస్టేబుల్స్ హరిబాబు ,ప్రసాద్ , మురారి సైదులు , రమేష్ వాహనదారులు ప్రయాణికులు విద్యార్థులు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు నగదు రహిత వైద్యసేవలు అందించాలి

సూర్యాపేట టౌన్, జనవరి 05, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశంను, ఆ సంఘ సూర్యాపేట మండల యూనిట్ నూతన కమిటీ ఎన్నికను సోమవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం రోడ్డులో గల హోటల్ జయ భాస్కర ఇన్ లో నిర్వహించారు.ఆ సంఘ సూర్యాపేట మండల యూనిట్ నూతన అధ్యక్షులుగా సుదగాని నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, కోశాధికారిగా సుధాకర్, అసోసియేషన్ అధ్యక్షులుగా వెంకన్న, గౌరవ అధ్యక్షులుగా దేవిరెడ్డి రవీందర్ రెడ్డిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి దండ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలన్నారు.

## ఎయిమ్స్ లో...ప్రజలకు అందుబాటులో అన్ని రకాల వైద్య సేవలు

**బీబీనగర్, జనవరి 5 ప్రభాతవార్త:**

బీబీనగర్ ఎయిమ్స్ సేవలు పూర్తిస్థాయిలో అందు బాటులోకి వస్తే ప్ర జలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అం దు తాయని ఎం యిమ్స్ బోర్డు సభ్యురాలు ఎంపి డీకే అరుణ పేం ర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేం ద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రికి సందర్శించి పనుల పురోగతిపై ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమితా అగర్వాల్, అకాడమిక్ డీన్ నితిన్ అశోక్ జాన్, ఎయిమ్స్ మెడికల్ సూపర్డెంట్ మహేశ్వర్ లక్కిరెడ్డిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో జరుగుతున్న పనుల పురోగతి అందిస్తున్న సేవలను ఎయిమ్స్ డైరెక్టర్ అనిత అగర్వాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ఎయిమ్స్ లో అందిస్తున్న ఓపి సేవలు, టెస్టుల ప్రోగ్రెస్, పీజీ, యూజీ వైద్య విద్యార్థుల హాస్టల్ టవర్ నిర్మాణం, ఆడిటోరియం వివిధ విభాగాల ల్యాబ్స్ ఎమర్జెన్సీ బిల్డింగ్ల పనులు ప్రణాళిక బద్దంగా టైం డెడ్ లైన్ పెట్టుకుని పూర్తిచేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులు ఆదేశించారు. ఎయిమ్స్ లో ఆధ్యాత్మిక వైద్య పరిజ్ఞానంతో సేవలు తక్కువ ఖర్చుతో పేద మధ్యతరగతి ప్రజలకు అందుతాయని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం తోపాటు ఆరోగ్యశ్రీ సేవలు కూడా ఎయిమ్స్ లో అందుబాటులో ఉన్నాయని, త్వరలోనే అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుతాయని తెలిపారు. సమావేశం అనంతరం డైరెక్టర్ అనిత అగర్వాల్ ఎంపి డీకే అరుణను ఘనంగా సన్మానించారు. ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఆవరణలో మొక్కలు నాటారు.



# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి....

**కోదాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కోర్టు ప్రాంగణం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కె.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పిలుపు మేరకు రోడ్డు సురక్షా అభియాన్‌లో భాగంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై, చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. వాహనాలను ఎడమ వైపున నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ముగ్గురు ఒకే వాహనంపై



ప్రయాణించకూడదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. రోడ్డు భద్రతా విషయంలోఅందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య, అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఎం.డి.ఉమర్, ఎస్.డి.జాకీయా సుల్తానా, ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ సి.హెచ్.సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కోదూరు వెంకటేశ్వరరావు, చలం, గట్ల నర్సింహారావు, షేక్ రహీం, పాషా, బండి వీరభద్రరావు ట్రాఫిక్ ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి, పట్టణ ఎస్ఐ హనుమాన్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ గంట సత్యనారాయణ, కోర్టు, పోలీసు సిబ్బంది, మండల న్యాయ సేవా కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై రాజకీయ పార్టీలతో సమీ క్ష

**కోదాడ, జనవరి 5, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పురపాలక సంఘాలకు నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కోదాడ పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఏ. రమాదేవి పాల్గొని ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక అంశాలపై వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం 01102025 నాటికి ఉన్న ఓటర్ల జాబితా ఆధారంగా, పట్టణంలోని 35 వార్డులకు వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి 01012026 న అధికారికంగా ప్రచురించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రచురించిన ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత



సంబంధించిన ఎలాంటి బకాయిలు లేనట్లు నో డ్యూస్ సర్టిఫికెట్, రిజర్వ్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలని వ్యక్తులు నిర్దిష్ట గడువులో ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తుది ఓటర్ల జాబితాను 10012026 న విడుదల చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు, ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారిక ప్రకటన జారీ చేయకముందే తమ పేరుపై తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతా ప్రారంభించుకోవాలని తెలిపారు. ఎన్నికల ఖర్చుల నిర్వహణకు ఇది అత్యవసరమని పేర్కొన్నారు. అలాగే మున్సిపాలిటీకి సూచించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయపక్షాల నాయకులు వంగవీటి రామారావు, పాలూరి సత్యనారాయణ, షేక్ నయీమ్, కర్ల సుందర్ బాబు, బీజేపీ నుంచి వి. పరశురాం, ఓ. లక్ష్మణ్, ఒరుగంటి ప్రభాకర్ రావు, షేక్ లతీఫ్, యం. ముత్యాలు, ట్రైనీ కమిషనర్లు వై. నవీన్, యస్. కోటేశ్వరరావు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ డి. శారద, రెవెన్యూ అధికారి యన్. అనిత, టౌన్ ప్లానింగ్ అధికారి యం. ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు సి.హెచ్. సోమయ్య, సి.హెచ్. రాజయ్య, షేక్ హామీద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరి శ్రీ సంకల్ప సిద్ధి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న యాదగిరిగుట్ట పూర్వ ప్రధాన అర్చకులు

**. రాజపేట, జనవరి 5 ప్రభాతవా**

రాజపేట మండలం రేణిగుంట రెవెన్యూ గ్రామ పరిధిలోని శ్రీగిరి శ్రీ సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పూర్వ ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహచార్యులు కుటుంబ సభ్యులు శిష్య బృందంతో కలిసి సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ క్షేత్రపాలకులు వరాహ స్వామి ఆలయ దర్శనం చేసుకున్నారు. అనంతరం మహాలక్ష్మి గోదాదేవి శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాలను దర్శించుకుని పూజలు చేశారు. ప్రధానాలయంలో అర సేపు గడిపి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు గోత్రనామార్చనలు చేసి ఆశీర్వచనం చేసి స్వామివారి పూలమాల, శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయ ట్రస్టు సభ్యులలో ఒకరైన బద్రీనాథ్ ఆలయ విశిష్టతను ఇతర వివరాలను పూర్వ ప్రధాన అర్చకులు కు వివరించారు.



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ పూర్వ ప్రధాన అర్చకులు నల్లన్తీగల్ లక్ష్మీ నరసింహాచార్యులు విజయలక్ష్మి పుణ్య దంపతులతో పాటు శిష్య బృందం కుటుంబ సభ్యులు, బెజుగం నాగభూషణం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్ బెజగం రాజేశ్వరి, ఉప్పల స్వప్న , వినయ్, వినీత్ తదితరులు వెంట ఉన్నారు. ఈ సందర్భంగా నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహాచార్యులు మాట్లాడుతూ ఆలయం అద్భుతంగా నిర్మించబడిందని ప్రశాంత వాతావరణంలో ఉందని తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు స్వయంగా వచ్చి కొలువుదీరినట్లుగా స్వామి వారు ఆలయం ఉందన్నారు. మున్ముందు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గా, తెలంగాణ రాష్ట్ర యాదాద్రి భువనగిరి తిరుపతిగా ప్రఖ్యాతి పొందనుందని కితాభిచ్చారు. తిరుపతి కి వెళ్లలేని భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు శ్రీగిరి శ్రీ సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకోవచ్చని ఆయన చెప్పారు.



# భద్రతపై జాగ్రత్తలు పాటించాలి

**నడిగూడెం, జనవరి 5, ప్రభాతవార్త :**

సంక్రాంతి సెలవులకు గ్రామాలకు వెళ్లేవారు భద్రతపై జాగ్రత్తలు పాటించాలని ఎస్సై అజయ్ కుమార్ అన్నారు. ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి వెళ్లేవారు విలువైన వస్తువులు గృహాల్లో ఉంచవద్దని సూచించారు. తలుపులు, కిటికీలు మూసివేసి వెళ్లాలన్నారు. నగలు, నగదు బ్యాంకు లాకర్, విశ్వస నీయుల వద్ద భద్రపరచుకోవాలన్నారు. ఇంట్లో ఎవరూ లేరని తెలియకుండా రాత్రి వేళల్లో లైట్లు వెలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సోషల్ మీడియాలో గృహాల్లో లేమని సమాచారము షేర్ చేసుకోవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ అన్నారు.

# 8న, యాదాద్రి మేడారం (చల్లూరు)వేలం

**రాజాపేట, జనవరి 5 ప్రభాతవా**

రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని యాదాద్రి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం జాతరకు సంబంధించి వేలంపాట ఈ నెల 8వ, తేదీన నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణలో పదిన్నర గంటలకు కొబ్బరికాయలు, బెల్లం, టెంకాయలు, కోళ్లు మేకలు అమ్ముటకు, కోళ్లు మేకలు కోయుటకు, వడి బియ్యం, ప్రత్యేక దర్శనం, కొట్టిన టెంకాయ చిప్పలు,లడ్డులకు, ఒక్కోదానికి 10000 రూపాయలు చొప్పున డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. వ్యాపారులు టెండర్లను సద్వినియోగం చేసుకోవాలని కమిటీ సభ్యులు సర్పంచ్ భీమగాని రూప బాల నరసయ్య గౌడ్ కోరారు.

# వీధులను శుభ్రం చేసిన పాముకుంట సర్పంచి బృందం



**రాజాపేట జనవరి 5 ప్రభాతవార్త**

రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో స్వచ్ఛత వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగ నరేష్ గౌడ్, ఉప సర్పంచ్ ఎండి షరీఫ్ వార్డు సభ్యులు బత్తిని పాండు మోలానా గొడుగు గణేష్ బచ్చల శేఖర్ కకల్లా ఐలమ్మ రఘుపతి పుష్పలత గుంటి రమ్య బచ్చలి శేఖర్ కొలిపాక కృష్ణవేణి రంగ నరేష్ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముసాయిదా ఓటర్ల జాబితాపై అఖిలపక్ష సమావేశం



**ఆలేరు, జనవరి 5, ప్రభాతవార్త:**

2వ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు 2026 లో భాగంగా తేది 01 012026 న ప్రచురించబడిన ముసాయిదా ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులపై తగిన సూచనలు, సలహాలు స్వీకరించేందుకు పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలోని సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. దీనికి స్పందించిన అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఓటర్లను అన్ని వార్డులలో సమానంగా పంచాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఉండేలా చూడాలని, గత ఎన్నికల్లో ఉన్న వార్డుల ప్రకారం వరుస సంఖ్యను యథాతథంగా కొనసాగించాలని, అలాగే 1వ వార్డు నుండి 12వ వార్డు వరకు ఓటర్ల సంఖ్య సమానంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ స్పందిస్తూ, రాజకీయ పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకొని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, సెక్రటరీ జెనరల్ కుండే సంపత్,బేతి రాములు, అంగడి ఆంజనేయులు, ఎండీ ఎగ్బల్,సాంబిరెడ్డి, వెంకటేష్, ఎండీ జమాల్, పెరపు ఆనంద్, భాస్కర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు తొందరగా గృహప్రవేశాలు చేయాలి..

## కలెక్టర్ హనుమంతరావు

రాజాపేట, జనవరి 5 ప్రభాతవా్త:

వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం రాజాపేట మండలం బసంతపూర్, నర్సాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చినవారు మొత్తం ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. అందులో ఎన్ని ఇండ్లు పూర్తి అయ్యాయి ? ఎన్ని ఇండ్లు చివరి దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఇండ్ల పనులు



మొత్తం కూడా వేగంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి ఇటుక , ఇసుక తక్కువ ధరకు ఇప్పించేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు పూర్తయినంతవరకు డబ్బులు జమ అయ్యాయా? అని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ



కార్యదర్శిలు తరచు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించి, లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మెండు రత్నమాల సత్తిరెడ్డి ఎమ్మా శిరీష నాగరాజు మండల అభివృద్ధి నాగవేణి, మండల పంచాయతీ అధికారి కిషన్, హౌసింగ్ ఏఈ, గ్రామ కార్యదర్శులు, వివిధ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ తహసిల్దార్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



మోటకొండూర్, జనవరి 05, ప్రభాతవార్త:

తహసిల్దార్ కార్యా లయంలో సోమ వారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. సబ్ రిజిస్టర్ తహసిల్దార్ విన్నకోట నాగ దివ్య,డిప్యూటీ తాహసిల్దార్ వేములపల్లి జయలక్ష్మి లు కేక్ కట్ చేసి కార్యాలయ సిబ్బందికి, ప్రెస్ మిత్రు లందరికీ శుభా కాంక్షలు తెలియజేశారు. మోటకొండూర్ ప్రెస్ క్లబ్ లకు తాహసిల్దార్ నాగదివ్య బీరువాలను అంద జేశారు.ఈ కార్య క్రమంలో ఆర్ ఐ లు ఆసీఫ్, విజయ రామారావు, సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, గోవర్ధన్, రాజు యాదగిరి, శ్రీకాంత్, పత్రిక విలేకరులు, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నా రు.

## పెట్రోల్ బంక్ వద్ద యూటర్న్ ఇవ్వాలి

చండూరు,జనవరి5, ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీ పరిధిలో గల పదో వార్డు లక్ష్మీ శ్రీ వెంకటేశ్వర పెట్రోల్‌బంక్ వద్ద యూటర్న్ ఇవ్వాలని వార్డు ప్రజలు సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశంప విసతి పత్రం అందజేశారు.యూటర్న్ లేకపోవడంవలన వార్డు ప్రజలు వాళ్ళ ఇళ్లకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని,చుట్టూ తిరిగి ఇళ్లకు చేరుకోవాల్సిన సమస్య ఉన్నదని,పెట్రోల్‌బంక్ వద్ద మూడు రోడ్ల కూడలి ఉన్నందున అక్కడ యూటర్న్ ఇవ్వాలని వారు వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సరికొండ రమేష్,తోకల రవీందర్,కొయ్యిగూర వెంకన్న,బోడ శ్రీనివాసులు,గుంటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలునాయక్‌ను కలిసిన రాజు నాయక్

కొండమల్లేపల్లి,జనవరి5,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజు నాయక్ 20 మంది గ్రామం పంచాయతీల సర్పంచులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజు నాయక్‌ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ సర్పంచులందరూ తమ గ్రామ పంచాయతీలకు ప్రజాపాలకులుగా ఆయా గ్రామాలకుమంచి కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రజల సమస్యలను అందరి సహకారంతో పరిష్కరిస్తూ,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు రాము,మోతిలాల్ కృష్ణ,రమేష్,సరస్వతి,రామకృష్ణ,శ్రీపతి లక్ష్మి శ్రీ,సరిత,అలివేలు,రామకృష్ణ సుగుణ,రమేష్ గోజీ,నాయకులు మధు,ప్రణిత,నాయక్,బాలునాయక్,జగన్ నాయక్,సుఖ్య,సీత్య,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి



కొండమల్లేపల్లి,జనవరి5,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబాయి గ్రామపంచాయతీలో ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు గ్రామ సర్పంచ్ జబ్బు జంగమ్మ యాదయ్య యాదవ్ తమ చేతుల మీదుగా మహిళలకు సోమవారం అందజేశారు.గ్రామపంచాయతీలో ఆధార్‌కార్డు ఉన్న ప్రతి మహిళకు చీరలు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఏరుకొండ చంద్రకళ చంద్రయ్య,పంచాయతీ కార్యదర్శి నరసింహ,వార్డు మెంబర్లు సైదులు,కొండల్, యాదయ్య, జబ్బుగిరి,రాములు,రామలింగం,వినోద,మహిళా సంఘం సభ్యులు లలిత,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను



తుర్కపల్లి, జనవరి 5 ప్రభాతవార్త

గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ పుట్ట సాయిలు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండబోయిన శ్రీశైలం ,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## వీరారెడ్డి సేవలు మరువలేనివి మాజీ ఎమ్మెల్యే బొల్లం



అనంతగిరి జనవరి 05 ప్రభాత వార్త:

మండలంలోని త్రిపురవరం గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టెముక్కుల వీరారెడ్డి ఇటీవల మృతి చెందారు.ఈ నేపథ్యంలో సోమవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గ్రామంలోనీ వీరారెడ్డి నివాసానికి వెళ్లి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,పార్టీ కోసం,గ్రామాభివృద్ధి కోసం వీరారెడ్డి చేసిన సేవలను కొనియాడారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ రూఫింగ్ ఇండస్ట్రీ ప్రారంభోత్సవం

కొండమల్లేపల్లి,జనవరి5,ప్రభాతవార్త:

చిన్న అడిశర్లపల్లిలోని పెండ్లిపాకల రోడ్డులో గల శ్రీబాలాజీ రుఫీలింగ్ ఇండస్ట్రీ ప్రారంభోత్సవంలో డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొన్నారు. యజమానులు ఆయనను శాలువాతో సన్మానించారు. వేణుధర్‌రెడ్డి మాట్లాడుతూ ఇండస్ట్రీ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ పందుల వెంకటయ్య, ముచర్ల గిరి,గడ్డం శ్రీరాములు, కొర్ర నాగరాజ్ నాయక్,చిన్నఅడిశర్లపల్లి వార్డు మెంబర్ సురేష్,చింతకుంట్ల వార్డుమెంబర్ రాధికా యాదగిరి,కొండమల్లేపల్లి మండల నాయకులు,ఇండస్ట్రీ యాజమాన్యం పోలా శంకరయ్య,బెలిదె శ్రీనివాసులు,వేముల బాల్‌రాజ్,గుండె రవి, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 15 గొర్రె పిల్లలు మృతి

తుర్కపల్లి ,జనవరి 5 ప్రభాతవార్త



కుక్కల దాడిలో 15 గొర్రె పిల్లలు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం జరిగింది. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పసుల నరసయ్య కు చెందిన సుమారు 15 మేకపిల్లలు ఇంటి వద్ద కల దొడ్డిలో ఉంచి మేకల కాపరికి వెళ్ళాడు. మధ్యాహ్నా సమయంలో కుక్కలు దాడి చేసి 15 మేకప్ పిల్లలను చంపినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. సంవత్సర కాలం పాటు కష్టపడి పోషించిన ఫలితం పోయిందని కన్నీటి పర్యంతమయ్యారు

## ఉచిత పశువైద్య శిబిరం

తుర్కపల్లి. జనవరి 5 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం పెద్దతండ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ,పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశుగర్భకోశ పరీక్ష చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి బానోతు సుజాత బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ పశువులను ఈనిన తర్వాత మూడు నెలల్లో తిరిగి చూడు కట్టించుకోవాలని, కట్టని పశువులకు ఈ శిబిరంలో మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 30 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 140 దూడలకు, గొర్రెలకు ఉచిత నట్టాల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, దత్తాయి పల్లి పశువైద్యాధికారి డాక్టర్ రామారావు, సిబ్బంది శేఖర్, రాఘవేంద్ర , శంషాద్దీన్, సూపర్వైజర్ భాను, గోపాలమిత్రలు పెండెం ప్రవీణ్, వీరు, బాలేష్, హర్ష, మహేష్ పాల్గొన్నారు

## వెనిజులాపై అమెరికా దాడులను ఖండిస్తున్నాం

తుర్కపల్లి, జనవరి 5 ప్రభాతవార్త




వెనిజులా పై అమెరికా బీకర దాడులను ఖండిస్తున్నట్లు, వెనిజులా దేశ అధ్యక్షుడు మధురో దంపతులను బే షరతుగా విడుదల చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనిజులా దేశంలో చమురుబావులను కొల్లగొట్టేందుకు ఆ దేశ రాజధాని కరాకస్ పై శిభినీల రాకెట్లతో బీకర దాడి చేసి ఏడు చోట్ల బాంబులు పేలులతో విధ్వంసం సృష్టించారని సైనిక సావరాలు జనావాసాలను నేలమట్టం చేయడంతో సామాన్య పౌరులు మరణించడంతోపాటు పెద్ద సంఖ్యలో గాయాలయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య ,గడ్డమీది నరసింహ ,తుటి వెంకటేశం, సిలువేరు పెంటయ్య బరిగా రాములు ,గోలియా నాయక్, మహేష్ పాల్గొన్నారు

## అథ్లెటిక్ పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**హాలియా,ప్రభాతవార్త,జనవరి 5:**



నల్గొండ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వహించిన సబ్ జూనియర్ క్యాటగిరిలో అనుముల గురుకుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో అనుముల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ పాఠశాల నుండి ఐదుగురు క్రీడాకారులు స్టేట్ లెవెల్ కాంపిటీషన్ సెలెక్ట్ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సార్ రవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ అంజయ్య, పిడి గురువయ్య, పిఈటి శ్రీనివాస్, పాఠశాల, కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**బీబీనగర్, జనవరి 5 ప్రభాతవార్త:**



భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో బునాదిగాని కాలువలోని గుర్రం డెక్క ఆకును జేసీబీ లతో తొలగిస్తున్న సందర్భంగా పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పోట్టోళ్ళ శ్యామ్ గౌడ్ లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బునాదిగాని కాలువలో గుర్రందెక్క ఆకు పెరగడంతో ఆయకట్టు పొలాలకు నీటి ప్రవాహం అంతరాయం ఏర్పడడంతో ఆకును తీసి రైతులకు చివరి ఎకరం వరకు నీరు అందేలా ఏర్పాట్లు చేయాలనీ ఎమ్మెల్యే చెప్పారని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మత్త అనంతారం సర్పంచ్ ధర్నాబోయిన కిలందర్,రాఘవాపూర్ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, నాయకులు జంగయ్య,బింగి ఐలయ్య, బస్వరెడ్డి,రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగును సుస్థిరం చేయడమే లక్ష్యం

**త్రిపురారం,జనవరి 5. ప్రభాతవార్త:.**

రైతులకు ఆధునిక సాంకేతికతను అందించి వరి సాగును సుస్థిరం చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కంపాసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కే.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని నీలాయగూడెంలో నేరుగా విత్తనం వరి సాగు చేస్తున్న 35 మంది రైతుల పొలాల్లో కలుపు నివారణకు డ్రోన్ ద్వారా కలుపు మందు ఉచితంగా పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్బిఐ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ కార్యక్రమాల ద్వారా రైతులకు సాంకేతిక సాయం అందించడంతో వరి సాగులో ఖర్చులు తగ్గి ఉత్పాదకత పెరగడంతో పాటు ఆదాయం మెరుగుపరచడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో డ్రోన్ సాంకేతికత వల్ల కూలీల వ్యయం తగ్గటంతో పాటు తక్కువ సమయంలో సమర్థవంతమైన కలుపు నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిరాజు, అభ్యుదయ రైతు కంచి సోమయ్య తదితరులున్నారు.



## ఘనంగా క్యామ మల్లేష్ జన్మదిన వేడుకలు

**భువనగిరి రూరల్ జనవరి 5 ప్రభాతవార్త**

:బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి,రాష్ట్ర కుర్మ సంఘం అధ్యక్షులు క్యామా మల్లేష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతు కెసిఆర్ నాయకత్వంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతూ ప్రజల మధ్యనే ఉంటు బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కరిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో మంచి పదవులో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందేల సుధాకర్, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పుట్ట వీరేష్, నక్కల చిరంజీవి, మాజీ సర్పంచ్



బొమ్మరబు సురేష్,కంచనపల్లి నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ రాసాల లింగ స్వామి, యాదవ్ జనగాం మహేష్ పాశం మహేష్, ఎస్.కె అహ్మద్,యాకుబ్, పొట్ట సైదులు, సాయి యాదవ్,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం మార్పులు, చేర్పులు పరిష్కరిస్తాం

**మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త**

మాస్టర్ ప్లాన్, డేటా ప్రకారం, మ్యాపింగ్ చేశామని, దాని ఆధారంగానే ముసాయిదా జాబితా రూపొందించడం జరిగిందని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ , మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డులకు 93,020 ఓటర్లు ఉన్నారని, అందులో 45,128 మంది పురుషులు, 47,878 మంది మహిళలు, 14 మంది ఇతరులు ఉన్నారని, దాని ప్రకారమే ఎన్నికల్లోకి వెళ్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో 106 అభ్యంతరాలు వచ్చినట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం మార్పులు, చేర్పులు,సరి చేసి పరిష్కరిస్తామన్నారు.ఎలాంటి అపోహలు నమ్మరాదన్నారు. అభ్యంతరాలలో 39 వ వార్డు నుంచి 24 వార్డుకు ఓటర్లను మార్చారని, 24 వార్డు లోని ఆయా ఓటర్లను మార్పు చేయాలని అభ్యంతర దరఖాస్తు వచ్చినట్లు



తెలిపారు. 42, 43,5, 20 వార్డుల ఓటర్ల పై అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు. అభ్యంతరాలపై నిబంధనల, సరిహద్దు ప్రకారం జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి పరిష్కారం చేస్తామన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 144 పోలింగ్ కేంద్రాలు ప్రస్తుతం ఉన్నాయని, జరగబోయే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల్లో ఇలాంటి మార్పు ఉండకపోవచ్చుననీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆర్ఓ జ్ఞానేశ్వరి, టిపిఎస్ అంజయ్య, పి.ఎం.పి బక్కయ్య, సి ఓ మామిడాల శ్రీనివాస్ చారి, రాష్ట్రస్థాయి మాస్టర్ శిక్షకులు బాలు, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదకు వినూత్న పరిష్కారం

**తుంగతుర్తి . జనవరి 5. ప్రభాతవార్త:**



కోతుల బెడద రోజు రోజుకూ పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సమస్యకు వినూత్నంగా స్పందించిన మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు చంటి అంజయ్య కోతులను తరిమేందుకు కొంత నగదును వెచ్చించి తెప్పించుకున్న దుస్తులతో స్వయంగా చింపాంజీ వేషం ధరించి గ్రామ వీధుల్లో తిరిగారు. ఆయన చొరవతో కోతులు భయపడి అడవివైపు తరలిపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో ముందుకొచ్చిన మాజీ వార్డు సభ్యుడిపై గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## పారిశుద్ధం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**నూతనకల్.. జనవరి 05 ప్రభాతవార్త..**



పారిశుద్ధం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామీణ ఆరోగ్య పారిశుధ్య పోషక ఆహార దినోత్సవం సందర్భంగా ప్రతి నెల మొదటి సోమవారం నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, గర్భిణీ స్త్రీలకు అందించే పోషకాహారంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వారికి సూచించారు. వీధి కుక్కల దాడిలో గాయపడిన వారికి టీకాలను అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని కోరారు సర్పంచ్ సమక్షంలో నూతన కమిటీ సభ్యులు అందరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములై గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,వార్డు సభ్యులు డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి,సూపర్వైజర్ చిన్ని, ఏఎన్ఎం లు జ్యోతి,పుష్ప,నగేష్, ఆశా కార్యకర్తలు,అంగన్వాడి టీచర్లు,గ్రామస్తులు,గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయాలి

**సూర్యాపేట టౌన్, జనవరి 05, ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లేపు చంద్రన్న ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సూర్యపేట జిల్లా ఇన్చార్జ్ పిడమర్తి లింగన్న అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీ చేయాలన్నారు. 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇండ్లను ఉద్యమకారులకు నిర్మించి ఇవ్వడంతోపాటు నెలకు 30వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన 1200 మంది అమరుల కుటుంబాలకు 10 లక్షల నగదు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తొలి దశ అమరుల కుటుంబాలకు సైతం ఆర్థిక, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు.అమరవీరుల స్ఫూర్తి వనంను వంద ఎకరాల్లో ఏర్పాటు చేయడంతోపాటు సెక్రటేరియట్ ముందున్న అమర జ్యోతి మ్యూజియంను అధికారికంగా ప్రారంభించి సందర్శకులకు అనుమతి ఇవ్వాలన్నారు ప్రతి జిల్లాలో ఉద్యమ అమరులకు స్మారక భవనం నిర్మించాలని పేర్కొన్నారు.ఉద్యమకారుల అమరుల కుటుంబాలకు బీమా సౌకర్యం, హెల్త్ కార్డులు, ఈఎస్ఐ సౌకర్యం, ఉచిత బస్ పాస్ అందజేయాలన్నారు. ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలతో పాటు విద్య,ఉద్యోగ,రాజకీయాలలో మొదటి ప్రాధాన్యత ఇస్తూ రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.ఉద్యమ సమయంలో నష్టపోయిన ఉద్యమకారులకు 50 శాతం సబ్సిడీతో కోటి రూపాయల రుణాలు ప్రభుత్వమే నేరుగా అందించాలన్నారు.తెలంగాణ అమరవీరుల చరిత్రను, తెలంగాణ విద్యార్థి ఉద్యమ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుండిగల అంజన్న, ఒగిరాల సుజ్జి, జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, సిపిఐ నాయకులు దంతాల రాంబాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి దేవిడ్ కుమార్, టీజేఎస్ నాయకులు నారబోయిన కిరణ్,బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు, రైతాంగ సమితి నాయకులు నల్లేడ మాధవరెడ్డి, బహుజన మహాసభ నాయకులు నారబోయిన వెంకట యాదవ్, దళిత సేవా సమితి అధ్యక్షులు ఇటికల ఆంజనేయులు, జేఏసీ నాయకులు మేడబోయిన గంగయ్య యాదవ్,మట్టా రాజన్న, దయాకర్,చామకూరి నరసన్న, నవిలే ఉపేందర్, యూసఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్త పత్రిక ఎప్పుడు ప్రజల పక్షమే..

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**
మేడారంలోని హరిత హోటల్ వేదికగా సోమవారం వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆవిష్కరించారు. మేడారంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో వార్త నూతన క్యాలెండర్ ను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపిఎస్, ఓ ఎస్ డి శివం ఉపాధ్యాయ ఐపిఎస్, ఏఎస్పి మన్నన్ బట్, ములుగు డిఎస్పి రవీందర్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఆవిష్కరించారు. మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆరమ్ లచ్చు పటేల్ తాడ్వాయిలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. తమ చేతిలో మీదుగా వార్త దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఒక విషయం గర్వంగా చెప్పాలన్నారు.. వార్త దినపత్రిక కేవలం వార్తలను ప్రచురించే పత్రిక మాత్రమే కాదు, ప్రజల హృదయాల స్పందనను పట్టుకునే ఒక బాధ్యతాయుతమైన వేదిక అని మంత్రి సీతక్క అన్నారు. సమాజంలో ఎవరైనా బాధలో ఉంటే, వారి గొంతుగా నిలిచేది నిజమైన జర్నలిజం. అలాంటి జర్నలిజాన్ని వార్త దినపత్రిక నిబద్ధతతో కొనసాగి స్తోందని, పేదల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో వార్తాపత్రిక చూపుతున్న చిత్తశుద్ధి అభినందనీయమన్నారు. అనేక సమస్యలపై నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, నిజం వైపు నిలబడటం అంత సులభమైన విషయం కాదు. ఒత్తిళ్లు ఉన్నా, ప్రలోభాలు ఎదురైనా, ప్రజల పక్షాన నిలబడే ధైర్యం వార్త దినపత్రిక ప్రత్యేకత. ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన సమాజాల సంస్కృతి, సంప్రదాయాలు, వారి హక్కుల కోసం ఈ పత్రిక చేస్తున్న అక్షర సమరం ప్రశంసనీయం అన్నారు.ఇలాంటి విలువలతో కూడిన పత్రికలు మరింత బలపడాలని,నిజాన్ని చెప్పే కలం ఎప్పుడూ తలవంచకూడదని, భవిష్యత్తులో కూడా వార్త దినపత్రిక ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, సమాజ మార్పుకు దోహదపడే శక్తిగా ముందుకు సాగుతున్న యాజమాన్యానికి, పత్రికాధిపతి గిరీష్ కుమార్ సంఘీ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. జనవరి05 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహామూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ

### ఆరు మేకల మృతి



**నల్లబెల్లి జనవరి 5 ప్రభాతవార్త** జాతీయ రహదారిపై గుర్తు తెలవని వాహనం ఢీ కొట్టి 6 మేకలు మృతి చెందిన సంఘటన మండలంలోని అరవైయ్యపల్లి శివారు బిల్లా నాయక తండా సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.బాధితులు కథనం ప్రకారం.మండలంలోని అరవైయ్యపల్లి శివారు బిల్లా నాయక్ తండ గ్రామానికి చెందిన మాలోత్ శర్మ అనే వ్యక్తికి సంబంధించిన మేకలు మేత కోసం వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో జాతీయ రహదారిపై అతివేగంగా వెళుతున్న గుర్తుతెలియని వాహనం ఈ మేకలు జాతీయ రహదారి దాటుతుండగా ఢీ కొట్టి వెళ్లిపోవడంతో 6 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి బాధితుడు మాలోతి శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వి గోవర్ధన్ పేర్కొన్నారు..మృతి చెందిన మేకల విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నారు.

## మైనరులను పనిలో పెట్టుకున్న వారిపై కేసు నమోదు

**హుజూర్ నగర్ క్రైమ్ ,జనవరి 05 , ప్రభాతవార్త :**
మైనర్ లను పనిలో పెట్టుకుని వారిచేత వెట్టి చాకిరీ చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ ఐ బండి మోహన్ బాబు తెలిపారు . ఎస్ ఐ వివరాల ప్రకారం ఆపరేషన్ స్మైల్ లో భాగంగా సోమవారం కోదాడ అసిస్టెంట్ సహాయ కమిషనర్ కార్మిక అధికారి తులసి రామ్, చైల్డ్ ప్రొటెక్షన్ టీం పోలీసులు సంయుక్తంగా హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం ఇటిక బట్టీలను తనిఖీ చేశారు . ఈ తనిఖీలల్లో చీకూరి నాగ సైదులు ఇటిక బట్టీలలో ఒక మైనర్ బాలిక , చీకూరి సాయి కి చెందిన ఇటిక బట్టీలలో మైనర్ లు పనిచేస్తుండటం గుర్తించినట్లు చెప్పారు. కార్మికశాఖ అధికారులు ఫిర్యాదు మేరకు ఇటిక బట్టీల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 14 ఏళ్ల లోపు చిన్నారులు చదువుకునేందుకు బదుల్లో ఉండాలే తప్ప పనిలో ఉండకూడదని ఎస్ ఐ అన్నారు. పిల్లలను పనిలో పెట్టుకునే యాజ మాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు .

# ఆధార్ ఆధారిత హాజరు విధానంను పాటించాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఆధార్ ఆధారిత హాజరు విధానంను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి అనంతరం అధి కారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు నమోదు పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది కార్యాలయానికి హాజరైన వెంటనే ఉదయం ఒకసారి, విధి నిర్వహణ పూర్తయ్యాక సాయంత్రం వెళ్లేటప్పుడు రెండోసారి బయోమెట్రిక్ యంత్రంలో హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. గతంలో జారీ చేసిన ఆదేశాలను కొందరు సిబ్బంది బేఖాతరు చేస్తున్నట్లు గమనించామని, ఇకపై ఆధార్ ఆధారిత హాజరు నమోదు చేయని పక్షంలో సీసీఏ నిబంధనల ప్రకారం కఠిన క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఉద్యోగుల పనిదినాలు, హాజరు వివరాలు పూర్తిగా ఆధార్ ఆధారిత హాజరు డేటా ఆధారంగానే పరిగణనలోకి తీసు కుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇకపై ఎలాంటి హాజరు విధానాలను ఆమోదించ బోమని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ఈ నిబంధనలను కచ్చితంగా పాటించేలా బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమయ పాలన, క్రమశిక్షణ, పనితీరు మెరుగుదల కోసం ఈ హాజరు విధానం అమలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఈడీఎం శ్రీకాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రం భవనం మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

**చిట్యాల రూరల్, జనవరి 05, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి సొంత భవనం మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం కేంద్రం అద్దె భవనంలోనే నిర్వహించబడుతుండటంతో, గ్రామంలోని బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. వీరి ఆరోగ్య పరిరక్షణ కోసం వెంటనే సొంత భవనం నిర్మాణాన్ని మంజూరు చేసి పూర్తి చేయాలని వినతిలో పేర్కొన్నారు.

## ఓటర్ జాబితాలో అభ్యంతరాలను పరిశీలిస్తాం

### మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 5, ప్రభాత వార్త:** మున్సిపాలిటీ ఓటర్ జాబితాలో వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికలు ఓటర్ జాబితా విషయమై అన్ని రాజకీయ పార్టీలతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు ఓటర్ జాబితా అస్తవ్యస్తంగా ఉందని ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు చెల్లా చెదరై ఇతర వార్డుల కు వెళ్లాయని దీనివల్ల ఓటర్లు తికమక పడుతు న్నారని ఓటర్ జాబితాలో సరి చేయాలన్నారు. దీనికి స్పందించిన కమిషనర్, పాత హద్దుల లిస్ట్ ప్రకారం ఓటర్ జాబితా ఈనెల 10లోపు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికలకు సంబంధించిన ప్రత్యేక బ్యాంక్ అకౌంటును, కుల ధ్రువీకరణ, నో డ్యూస్ పత్రాలను సిద్ధంగా ఉంచు కోవాలని అన్నారు. ఈ సమావేశంలో సీఐ జి చరమంద రాజు, ఎస్సై బండి మోహన్ బాబు, నాయకులు తన్నీరు మల్లికార్జున రావు, గెల్లి రవి, జక్కుల నాగేశ్వరరావు, జక్కుల వీరయ్య, గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, కొండా హరీష్ గౌడ్, పల్లె వెంకట్ రెడ్డి, దుగ్గి బ్రహ్మం తది త ర నాయకులు పాల్గొన్నారు

